

‘కూటమికి వ్యతిరేకంగా మాట్లాడితే ప్రాణం తీస్తారా?’


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్-2025.. ఉత్తర్వులు జారీ


సంపుటి : 03 సంచిక : 335 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, బుధవారం 21-01-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## నోబెల్ రాకపోతే నాకేంటి? ఇకపై ‘శాంతి’ గురించి ఆలోచించను

తనకు నోబెల్ శాంతి బహుమతి దక్కకపోవడంపై ట్రంప్ తీవ్ర అసంతృప్తి

నోబెల్ కమిటీ స్వతంత్రమైనదన్న నార్వే ప్రధాని



తనకు నోబెల్ శాంతి బహుమతి రాకపోవడానికి నార్వే ప్రభుత్వమే కారణమని భావిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. నార్వే ప్రధాని జోనస్ గార్ స్టోర్?కు ఘాటైన సందేశం పంపారు. “నేను ఎనిమిదికి పైగా యుద్ధాలను ఆపాను.. అయినా మీ దేశం నాకు నోబెల్ మిగతా 2లో

## వాణిజ్య యుద్ధం ఎవ్వరికీ మంచిది కాదు

గ్రీన్‌లాండ్‌ను సొంతం చేసుకునే క్ర మంలో యూరప్ దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న తీవ్ర ఒత్తిడులపై యూకే ప్రధాని కీర్ స్టార్మర్ తనదైన శైలిలో స్పందించారు.



గ్రీన్‌లాండ్‌ను సొంతం చేసుకునే క్ర మంలో యూరప్ దేశాలపై అమెరికా అధ్యక్షు డు ట్రంప్ చేస్తున్న తీవ్ర ఒత్తిడులపై యూకే ప్రధాని కీర్ స్టార్మర్ తనదైన మిగతా 2లో

## కూటమి సర్కార్ ఏపీని డ్రగ్స్ డెన్ గా మార్చేసింది

**కూటమి పాలనలో డ్రగ్స్ డెన్‌గా ఏపీ: కన్నబాబు**

ఏపీలో బెల్టు షాపులకు సృష్టికర్త ముఖ్యమంత్రి చంద్రబాబు అని ఎద్దేవా చేశారు వైఎస్సార్‌సీపీ నాయకులు కురుసాల కన్నబాబు.

డోర్ డెలివరీ స్థాయికి మద్యాన్ని తీసుకొచ్చారని అన్నారు.



ఏపీలో బెల్టు షాపులకు సృష్టికర్త ముఖ్యమంత్రి చంద్రబాబు అని ఎద్దేవా చేశారు మిగతా 2లో

## విదేశీ విద్య అభ్యసించేవారికి ప్రభుత్వ గ్యారెంటీతో రుణాలు ఇస్తాం

**ఒకరు ఉద్యోగం, మరొకరు వ్యాపారం చేయండి**

జ్యూరిచ్‌లో తెలుగు డయాస్పోరాతో సీఎం చంద్రబాబు భేటీ

ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎన్నార్టీలు ఎదగాలని పిలుపు

ఎన్నార్టీల కోసం రూ. 50 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన

ఏపీకి భారీగా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని వెల్లడి



ప్రపంచవ్యాప్తంగా స్థిరపడిన తెలుగు ప్రజలు ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని, అప్పుడే తెలుగు జాతి సంపూర్ణంగా మిగతా 2లో

## హామీల పేరుతో ప్రజలను మోసం చేశారు



- కేసీఆర్ సైనికులం మేం.. భయపడం
- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.
- ఆర్మూర్‌లో బీఆర్ఎస్‌లోకి మైనార్టీలు చేరిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రశాంత్ రెడ్డి మాట్లాడారు.
- ప్రస్తుతమున్న రెండు వేల రుపాయల ఫించను రూ. 4000 చేస్తామని ప్రజాప్రభుత్వ హామీ ఇచ్చింది అది నెరవేర్చిందా అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని మిగతా 2లో

## మేడారంలో ఏఐ.. అత్యాధునిక డ్రోన్ వ్యవస్థతో నిఘా

సాంకేతిక నిఘాలో 13 వేల మంది విధులు

జియోట్యాగ్‌తో మిస్సింగ్ పర్సన్ ట్రాకింగ్

12 క్రైం బృందాలతో శాంతి భద్రతల పరిరక్షణ

మేడారం సమ్మక్క- సారలమ్మ మహా జాతరకు వారం రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి.

ఈనెల 28 నుంచి 31 వరకు జరగనున్న ఈ మహాజాతరకు కోట్ల మంది భక్తులు పాల్గొనే అవకాశం ఉంది.




ములుగు: మేడారం సమ్మక్క- సారలమ్మ మహా జాతరకు వారం రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈనెల 28 నుంచి 31 వరకు జరగనున్న ఈ మహాజాతరకు కోట్ల మంది భక్తులు పాల్గొనే అవకాశం ఉంది. దీంతో పోలీసులు అత్యాధునిక టెక్నాలజీతో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు సన్నద్ధ మయ్యారు. మిగతా 2లో

తెలంగాణలోని పలు గ్రామాల్లో ఇంటింటా సోలార్ విద్యుత్ ఉత్పత్తిని అమల్లోకి తీసుకురావడం దేశంలోనే విప్లవాత్మక మార్పుకు నాంది పలుకుతుందని, సౌర విద్యుత్ ఉత్పత్తిలో దేశానికే మన రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రావినూతల గ్రామంలో మోడల్ సోలార్ విలేజ్ పథకాన్ని ఆయన ప్రారంభించారు.

కొడంగల్, మధిర నియోజకవర్గాల్లోని 81 గ్రామాల్లో ఈ పథకాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తారు.

దీనికి రూ.1,380 కోట్లు వ్యయం చేయనున్నారు.

పంటలతో పాటు కరెంటు ద్వారా కూడా ప్రజలకు ఆదాయ మార్గాన్ని సాధించడమే సోలార్ ప్రాజెక్టు ధ్యేయమన్నారు.

ఇళ్ల పై ఏర్పాటు చేసే సోలార్ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గృహ అవసరాలకు వాడుకోగా, మిగిలిన కరెంటును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు.

చింతకాని మండలం వందనం గ్రామంలో సుమారు రూ.41 కోట్ల అభివృద్ధి పనులకు భట్టి శంకుస్థాపన చేశారు.

2009లో ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడత కొదుమూరు-వందనం లిఫ్ట్ పనులను 2013లో పూర్తి చేసి 2,500 ఎకరాలకు సాగు నీరు ఇస్తున్నామని ఆయన తెలిపారు.

## ఆదాయ మార్గాన్ని సాధించడమే సోలార్ ప్రాజెక్టు ధ్యేయం

**సోలార్ గ్రామాలు దేశానికే ఆదర్శం**

**మిగిలిన కరెంటును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది**



పంటలతో పాటు కరెంటు ద్వారా కూడా ప్రజలకు ఆదాయ మార్గాన్ని సాధించడమే సోలార్ ప్రాజెక్టు ధ్యేయమన్నారు. ఇళ్ల పై ఏర్పాటు చేసే సోలార్ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గృహ అవసరాలకు వాడుకోగా, మిగిలిన కరెంటును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు

తెలంగాణలోని పలు గ్రామాల్లో ఇంటింటా సోలార్ విద్యుత్ ఉత్పత్తిని అమల్లోకి తీసుకురావడం దేశంలోనే విప్లవాత్మక మార్పుకు నాంది పలుకుతుందని, సౌర విద్యుత్ ఉత్పత్తిలో దేశానికే మన రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రావినూతల గ్రామంలో మోడల్ సోలార్ విలేజ్ వ థ కా న్ని ఆయన ప్రారంభించారు. కొడంగల్, మధిర నియోజకవర్గాల్లోని 81 గ్రామాల్లో ఈ పథకాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తారు. దీనికి రూ. 1,380 కోట్లు వ్యయం చేయనున్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడారు. పంటలతో పాటు కరెంటు ద్వారా కూడా ప్రజలకు ఆదాయ మార్గాన్ని సాధించడమే సోలార్ ప్రాజెక్టు ధ్యేయమన్నారు. ఇళ్ల పై ఏర్పాటు చేసే మిగతా 2లో

## “సాధారణ కార్యకర్తకు దక్కిన గౌరవ ఇది



- విపక్షాల తీరుపై ధ్వజమెత్తిన నితిన్ నబీన్
- వికసిత భారతమే లక్ష్యం
- బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, నితన్ గడ్కరీ ఆద్వర్యంలో భాధ్యతలను స్వీకరించారు. మిగతా 2లో

## ఏపీలో నేత కార్మికులకు త్రిఫ్ట్ ఫండ్ విడుదల



- తొలి విడత త్రిఫ్ట్ ఫండ్ నిధులు విడుదల చేశామన్న మంత్రి సవిత
- 133 చేనేత సహకార సంఘాల బ్యాంకు ఖాతాల్లో రూ.1.67 కోట్లు జమ చేసినట్లు వెల్లడి
- మొత్తం 5,726 మంది నేతన్నలకు లబ్ది చేకూరనుందన్న మంత్రి సవిత

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నేతన్నలకు కూటమి ప్రభుత్వం శుభవార్తను అందించింది. నేతన్నలకు సంబంధించిన మిగతా 2లో

## మద్యం అక్రమ కేసులో మోహిత్ కు భారీ ఊరట



- గతంలో ఇచ్చిన మధ్యంతర ముందస్తు బెయిల్ నిరవధిక పొడిగింపు
- తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు అమలులో ఉంటుందన్న సుప్రీంకోర్టు ధర్మాసనం
- కౌంటర్‌కు మరో రెండు నెలలు గడువు కోరిన సిట్‌పై అసహనం

మద్యం అక్రమ కేసులో నిందితుడిగా ఉన్న వైఎస్సార్ సీపీ నేత చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. మిగతా 2లో

సీఎం చంద్రబాబుతో పాటు పాల్గొన్న మంత్రి నారా లోకేశ్

ఏపీకి రావొద్దని ఏడుపుగొట్టు టీం కంపెనీలకు ఈమెయిల్స్ పెడుతోందని విమర్శలు

అర్థమైందా రాజా అంటూ పరోక్ష వ్యాఖ్యలు

స్విట్జర్లాండ్‌తో వాణిజ్య సంబంధాల బలోపేతానికి సహకరించాలని స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్‌కు రాష్ట్ర మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

జ్యూరిక్‌లో మృదుల్‌తో మంత్రి లోకేశ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

రాష్ట్రంలో పెట్టుబడుల కోసం స్విస్ కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నామని ఈ సందర్భంగా లోకేశ్ వెల్లడించారు.

టెక్నాలజీ, టెక్స్‌టైల్స్, యంత్రాల తయారీ, ఎలక్ట్రానిక్స్, రైలు విడిభాగాల తయారీ, ఫార్మా, పరిశోధనా- అభివృద్ధి, వర్సిటీలతో సహకారం వంటి వాటిలో తాము స్విస్ సహకారం ఆశిస్తున్నామని లోకేశ్ తెలిపారు.

## వాణిజ్య బంధం బలోపేతానికి సహకరించండి

**ఏపీలో పెట్టుబడులకు స్విస్ కంపెనీలను ప్రోత్సహించండి**

**స్విస్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్‌తో మంత్రి లోకేశ్**

**టీం 11 ముఖం చూసి ఎవరైనా పెట్టుబడులు పెడతారా?**

“పెట్టుబడులు తీసుకువ స్తామంటే ఏడుస్తారు. పెట్టుబడుల కోసం సింగపూర్‌కు వెళ్తే.. ఏపీకి రావద్దని ఆ ఏడుపుగొట్టు టీం ఈ-మెయిల్స్ పెట్టే పరిస్థితి.



స్విట్జర్లాండ్‌తో వాణిజ్య సంబంధాల బలోపేతానికి సహకరించాలని స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్‌కు రాష్ట్ర మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. జ్యూరిక్‌లో మృదుల్‌తో మిగతా 2లో

## నోబెల్ రాకపోతే నాకేంటి?

## ఇకపై 'శాంతి' గురించి ఆలోచించను

ఇవ్వకూడదని నిర్ణయించుకుంది. కాబట్టి ఇకపై శాంతి గురించి ఆలోచించాల్సిన బాధ్యత నాపై లేదు. నా దృష్టి అంతా అమెరికా ప్రయోజనాలపైనే ఉంటుంది" అని ట్రంప్ ఆ మెసేజ్?లో పేర్కొన్నారు.ఈ వ్యాఖ్యలపై నార్వే ప్రధాని జోనస్ గార్ స్టోర్ హుందాగా స్పందించారు. నోబెల్ బహుమతుల ఎంపిక పూర్తిగా స్వతంత్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుందని, ఇందులో ప్రభుత్వం జోక్యం ఉండదని ఆయన పునరుద్ఘాటించారు. ఈ విషయాన్ని తాను గతంలోనే ట్రంప్?కు వివరించానని ఆయన తెలిపారు.గ్రీన్‌లాండ్ దీవిని అమెరికా వశం చేసుకోవాలన్న ట్రంప్ పట్టుదలే ఈ వివాదానికి ప్రధాన కారణం. గ్రీన్?లాండ్?ను తమకు అప్పగించేలా డెన్మార్క్?పై ఒత్తిడి తేవాలని నార్వే, ఫిన్లాండ్ వంటి దేశాలను ట్రంప్ కోరుతున్నారు. ఇందుకు నిరాకరిస్తున్న దేశాలపై ఫిబ్రవరి నుంచి 10 శాతం అదనపు టారిఫ్లు విధిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రపంచ భద్రత దృష్ట్యా గ్రీన్?లాండ్ అమెరికా నియంత్రణలో ఉండాలని, రష్యా-చైనాల నుంచి దాన్ని రక్షించే శక్తి డెన్మార్క్?కు లేదని ట్రంప్ వాదిస్తున్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారం నాటో దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతకు దారితీస్తోంది.

## వాణిజ్య యుద్ధం ఎవ్వరికీ మంచిది కాదు

శైలిలో స్పందించారు. అమెరికా, యూకే ఎప్పటిలా గానే సన్నిహిత మిత్ర దేశాలుగా కొనసాగు తాయన్న ఆయన..వాణిజ్య యుద్ధం వల్ల ఎవ్వరికీ లాభం కలగదన్నారు. సోమవారం ఆయన అత్యవసర మీడియా సమావేశంలో మాట్లాడారు. గ్రీన్‌లాండ్‌ను సైనిక చర్య ద్వారా స్వాధీనం చేసుకునేందుకు ట్రంప్? ప్రయత్ని స్తున్నారంటూ వస్తున్న వార్తలను ఖండించారు. మిత్ర దేశాలపై టారిఫ్‌లను అస్త్రంగా ప్రయో గించడం పూర్తిగా తప్పన్నారు. అదే సమయంలో, యూకే జాతీయ ప్రయోజనాల పరిరక్షణే తన బాధ్యతన్నారు. 'అందుకే, భాగస్వామ్యం, వాస్తవాలు, పరస్పర గౌరవం ప్రాతిపదికగా ఈ సమస్యపై పరిష్కారం కనుగొనే క్రమంలో ఆదివారం ట్రంప్‌తోపాటు యూరప్ దేశాల నేతలు, నాటో సెక్రటరీ జనరల్‌తో ఫోన్‌లో మాట్లాడా. ఎందుకంటే, బలమైన కూట ములు తమ ఉమ్మడి ప్రయోజనాలను ఆ విధంగానే కాపాడుకుంటాయి'అని వ్యాఖ్యా నించారు. ట్రంప్‌తో క్రమం తప్పక మాట్లాడు తూనే ఉంటానన్న స్టార్మర్..విభేదాలున్నా లేనట్టుగా నటించడం కాదు, వాటిని ముఖా ముఖి చర్చించి పరిష్కరించుకోవడమే పరిణతి చెందిన కూటముల లక్షణమని చెప్పారు.

## హామీల పేరుతో ప్రజలను మోసం చేశారు

ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. ఆర్మూర్‌లో బీఆర్ఎస్‌లోకి మైనార్టీలు చేరిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రశాంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ప్రస్తుతమున్న రెండు వేల రుపాయల ఫించను రూ. 4000 చేస్తామని ప్రజాప్రభుత్వ హామీ ఇచ్చింది అది నెరవేర్చిందా అని ప్రశ్నించారు.ప్రజాప్రభుత్వం ఏర్పడి 24 నెలలకు కావస్తున్న ఫించన్ పెంపు దాఖలు లేవన్నారు. మహిళలకు ఇస్తానన్న తులం బంగారం జాడకనిపించడం లేదని దుయ్యబట్టారు.విద్యార్థులకు స్కూటీలు పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఇప్పుడు వాటి పేరు ఎత్తడం లేదన్నారు. యువతను ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రస్తుతం వాటిని అమలు చేసే స్థితిలో లేదని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. సింగరేణి బొగ్గు గనుల కాంట్రాక్టుల్లో జరిగిన స్కామ్‌ను బయటపెట్టినందుకే హరీశ్‌రావుకు సిట్ నోటీసులు ఇచ్చారని మాజీ మంత్రి, బీఆరచవతీచస్ సీనియర్ నాయకులు వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. రెండేళ్ల నుంచి మంత్రులు అనేక కుంభకోణాలకు పాల్పడుతున్నారని తెలిపారు.

## "సాధారణ కార్యకర్తకు దక్కిన గౌరవ ఇది

బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, నితన్ గడ్కరీ ఆద్వర్యంలో భాద్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "తనలాంటి ఒక సాధారణ కార్యకర్తకు పార్టీలో అత్యున్నత పదవిని అప్పగించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, కార్యకర్తలందరికీ సాష్టాంగ నమస్కారం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశం కోసం చేస్తున్న నిరంతర సేవను కొనియాడిన ఆయన, సాధారణ కార్యకర్తలు ఎప్పుడూ ప్రధానిని ఒక గొప్ప స్ఫూర్తిగా భావిస్తారని పేర్కొన్నారు.ప్రధాని మోడీతో నాటి జ్ఞాపకాలు గుజరాత్?లోని ఆనంద్?లో జరిగిన 'సద్భావన మిషన్' కార్యక్రమాన్ని నితిన్ నబీన్ గుర్తు చేసుకున్నారు. "నాడు ప్రధాని మోడీ ప్రతి ఒక్కరి మాటను ఎంతో ఓపికగా వినడం చూశాను. కార్యక్రమం తర్వాత ఆయన గ్రీన్ రూమ్?లో ప్రజల భావోద్వేగాల గురించి వివరిస్తున్నప్పుడు ఆయన కళ్ళలో ఆవేదన కనిపించింది. ప్రజల భావోద్వేగాలతో మమేకమైనప్పుడే ఒక వ్యక్తి గొప్ప నాయకుడిగా ఎదుగుతారని నేను ఆ రోజే అర్థం చేసుకున్నాను" అని ఆయన పేర్కొన్నారు.దేశంలోని ప్రతిపక్ష పార్టీల తీరుపై నూతన అధ్యక్షుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తమిళనాడులో పవిత్రమైన కార్తీక దీపోత్సవాన్ని అడ్డుకోవాలని చూడటం, న్యాయమూర్తులపై అభిశంసన తీర్మానాలకు ప్రయత్నించడం వంటివి విపక్షాల కుట్రలకు నిదర్శనమన్నారు. "సోమనాథ్ వంటి పుణ్యక్షేత్రాల గురించి మాట్లాడితే విపక్షాలకు ఎందుకు అసహనం కలుగుతోంది? రామసేతు ఉనికిని కాదనే వారికి, మన సంస్కృతిని వ్యతిరేకించే వారికి భారత రాజకీయాల్లో చోటు ఉండకూడదు" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.ఈ పదవిని తాను కేవలం ఒక హోదాగా కాకుండా, పార్టీ సిద్ధాంతాలను, జాతీయవాద ఉద్యమ బాధ్యతను మోసే ఒక సంకల్పంగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.

## మద్యం అక్రమ కేసులో మోహిత్ కు భారీ ఊరట

ఈ కేసులో ఆయనకు మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సుప్రీంకోర్టు నిరవధికంగా పొడిగించింది. తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంత వరకు ఆయనకిచ్చిన మధ్యంతర ముందస్తు బెయిల్? అమలులో ఉంటుందని స్పష్టం చేసింది. ఈ కేసులో అదనపు కౌంటర్? దాఖలు చేయాలనుకుంటే చేయవచ్చునంటూ సీఐడీ సిట్?కి రెండు నెలల గడువునిచ్చింది. ఆ తరువాత ఆ అదనపు కౌంటర్?కు సమాధానం ఇచ్చేందుకు మోహిత్?కు నెల రోజుల సమయం ఇచ్చింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్? విక్రమ్?నాథ్, జస్టిస్? సందీప్? మెహతా ధర్మాసనం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసు విచారణ సందర్భంగా ప్రాసిక్యూషన్? తీరును సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది. మోహిత్? ముందస్తు బెయిల్? వ్యవహారంపై కౌంటర్? దాఖలు చేయడానికి ఇప్పటికే నెలల తరబడి సమయం తీసుకున్న ప్రాసిక్యూషన్, ఇప్పుడు అదనంగా మరో రెండు నెలల సమయం కోరడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది.

## ఏపీలో నేత కార్మికులకు త్రిఫ్ట్ ఫండ్ విడుదల

త్రిఫ్ట్ ఫండ్ నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ విషయాన్ని ఏపీ మంత్రి సవిత మీడియాకు తెలియజేశారు.2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి విడతగా త్రిఫ్ట్ ఫండ్ నిధులను విడుదల చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 133 చేనేత సహకార సంఘాల బ్యాంకు ఖాతాల్లో రూ.1.67 కోట్లను జమ చేశామని తెలిపారు. ఈ నిధుల ద్వారా మొత్తం 5,726 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందని వెల్లడించారు.ఈ సందర్భంగా సంక్రాంతి పండుగకు ముందే ఆప్కోకు సంబంధించిన రూ.5 కోట్ల బకాయిలను ప్రభుత్వం చెల్లించిందని మంత్రి సవిత గుర్తు చేశారు. అదే విధంగా డిసెంబర్ నెలలో రూ.2.42 కోట్ల బకాయిలను కూడా ఆప్కో ద్వారా చెల్లించినట్లు తెలిపారు. ఈ రెండు నెలల వ్యవధిలోనే రూ.9 కోట్లకు పైగా నిధులను నేతన్నలకు అందించామని వివరించారు.చేనేత రంగ అభివృద్ధి కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి సవిత స్పష్టం చేశారు. త్రిఫ్ట్ ఫండ్ నిధుల విడుదలపై కూటమి ప్రభుత్వానికి, మంత్రి సవితకు చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, నేతన్నలు కృతజ్ఞతలు తెలిపారు.

## 'కూటమికి వ్యతిరేకంగా మాట్లాడితే ప్రాణం తీస్తారా?'

ఏపీలో దళితులకు రక్షణ లేదంటూ కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్ రావు. ఎన్నికల్లో వైఎస్ జగన్ ఓటు వేశారనే కారణంతో దళితులపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పని చేయడం లేదని కూటమి నేతలపై ఘాటు విమర్శలు చేశారు.వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్ రావు తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ..'కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు, దళితులు జాగ్రత్తగా ఉండాలి. రాష్ట్రంలో దళితులకు రక్షణ లేదు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే ప్రాణాలు తీస్తామని బెదిరిస్తున్నారు. ఏపీలో ఇప్పుడున్న పరిస్థితి అదే. రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కాదు.. రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది. వైఎస్ జగన్ పాలనలో ఇలాంటి పరిస్థితి లేదు. ఓటు వేశారా? లేదా? అనే తారతమ్యాలు లేవు.కూటమి ప్రభుత్వంలో టీడీపీ నేతలు రెచ్చిపోతున్నారు. మందా సాల్మన్ హత్య ప్రభుత్వం చేసిన హత్యే. ప్రభుత్వంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి. సాల్మన్ హత్యను కోర్టులు సుమోటోగా తీసుకోవాలి. రాష్ట్రంలో దళిత వ్యతిరేక ప్రభుత్వం ఉంది. దళితులంతా ఒకసారి ఆలోచన చేయాలి. పోరాటమా.. శరణమా తేల్చుకోవాలి. వైఎస్సార్?సీపీ కార్యకర్తల హత్యలపై ప్రజా ఉద్యమం చేస్తాం' అని చెప్పుకొచ్చారు.

## గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్-2025.. ఉత్తర్వులు జారీ

గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్-2025 ప్రకటన వచ్చేసింది. ఈమేరకు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ పొందిన చిత్రాలకు అవార్డ్స్ ఇస్తామని దరఖాస్తులను ఆహ్వానించింది. ఇదే విషయాన్ని రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటించారు. పరిశ్రమంలోని 17 విభాగాల్లో గద్దర్ అవార్డులకు దరఖాస్తులు చేసుకోవచ్చిన పేర్కొన్నారు. వ్యక్తిగత విభాగంలోనూ గద్దర్ అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తెలిపింది. జనవరి 21 నుంచి 31 వరకు దరఖాస్తు స్వీకరణ ఉంటుందని ప్రకటించారు.

# ఆదాయ మార్గాన్ని సాధించడమే సోలార్ ప్రాజెక్టు ధ్యేయం

సోలార్ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గృహ అవసరాలకు వాడుకోగా, మిగిలిన కరెంటును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. మరోవైపు, చింతకాని మండలం వందనం గ్రామంలో సుమారు రూ.41 కోట్ల అభివృద్ధి పనులకు భట్టి శంకుస్థాపన చేశారు. 2009లో ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడత కొదుమూరు-వందనం లిఫ్ట్ పనులను 2013లో పూర్తి చేసి 2,500 ఎకరాలకు సాగు నీరు ఇస్తున్నామని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరో 2,500 ఎకరాలకు నీరందించే లక్ష్యంతో కొదుమూరు-వందనం లిఫ్ట్ రెండో దశకు శ్రీకారం చుట్టామని భట్టి పేర్కొన్నారు.రాష్ట్రంలో వీలైనంత త్వరగా రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ప్రజాభవన్?లో జస్టిస్ ఫర్ రోహిత్ వేముల క్యాంపెయిన్ కమిటీ సభ్యులతో డిప్యూటీ సీఎం సమావేశం అయ్యారు. రాష్ట్రంలో రోహిత్ వేముల చట్టం తీసుకురావాలంటూ రాహుల్ గాంధీ సైతం సీఎం రేవంత్?రెడ్డికి లేఖ రాశారని గుర్తు చేశారు.సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి రోహిత్ చట్టాన్ని తీసుకువచ్చేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని కమిటీకి తెలియజేశారు. కర్ణాటక రాష్ట్రంలో రోహిత్ వేముల చట్టం కోసం క్యాంపెయిన్ కమిటీ రూపొందించిన ముసాయిదాను కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎంకు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కొన్ని విజ్ఞప్తులు చేశారు. రోహిత్ వేముల కేసును పారదర్శకంగా విచారణ జరిపించాలని, న్యాయం చేయాలని కోరారు. రోహిత్ వేముల మరణం తర్వాత యూనివర్సిటీలో 50 మంది విద్యార్థులు, ఇద్దరు టీచర్లపైన నాన్ బెయిలబుల్ కేసులు నమోదయ్యాయి. వీటి నుంచి వారికి విముక్తి కల్పించాలని కోరారు. కర్ణాటక రాష్ట్రం తరహాలోనే తెలంగాణలోనూ రోహిత్ వేముల చట్టాన్ని తీసుకురావాలని కోరారు.సమావేశంలో కర్ణాటక ప్రతినిధుల తరపున హులికుంటే మూర్తి, డా. ఆశ్నా సింగ్, వి.మృదుల, రాహుల్ పాల్గొన్నారు. హైదరాబాద్ 'జస్టిస్ ఫర్ రోహిత్ వేముల' ఉద్యమం తరపున రాధికా వేముల, రాజా వేముల, ప్రొఫెసర్ భాంగ్య భుక్య, ప్రొఫెసర్ సౌమ్యా దేచమ్మ, ప్రొఫెసర్ తిరుమల్, ప్రొఫెసర్ రత్నం, వి. రఘునాథ్, డా దొంత ప్రశాంత్, తిరుపతి, వెన్నెల తదితరులు పాల్గొన్నారు'నేను రాజకీయాల్లోకి గాలికి రాలేదు, 40 ఏళ్లపాటు సభలోనూ, బయట పోరాడి భవిష్యత్తు తరాలకు తెలంగాణ సంపదను అందించాలనే లక్ష్యంతో వచ్చా. దారి దోపిడీదారులు, గద్దల్లాంటి వాళ్లు సమాజం మీద పడి పీక్కు తింటుంటే వాళ్లను రక్షించడం కోసం, వాళ్ల తరపున మాట్లాడటం కోసం రాజకీయాల్లోకి రాలేదు. తెలంగాణ ఆస్తులు, వనరులు, వ్యవస్థలను సమాజంలోని అన్ని వర్గాలకు పంచడమే నా లక్ష్యం' అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చెప్పారు. ఆదివారం ఉదయం ప్రజాభవన్?లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సింగరేణి సీఎండీ కృష్ణభాస్కర్?తో కలిసి ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ తన పేరును పెద్ద అక్షరాలతో పెట్టి ఓ కట్టుకథ, పిట్టకథను అల్లి తెలంగాణ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశాడని మండిపడ్డారు.ఆయన ఎవరిపై ప్రేమతో, ఎవరి మెప్పు కోసం ఈ కథనం రాశారో, ఏ ఉద్దేశంతో రాశారో, దీని వెనుక ఏ రాజకీయ ఉద్దేశం ఉందో, దాని వెనుక ఎవరుండి రాయిస్తున్నారో త్వరలోనే వెల్లడిస్తానని చెప్పారు. 'నా జీవితం చాలా పారదర్శకమైనది. ఆస్తులు సృష్టించుకోవడం కోసమో, వ్యాపార సామ్రాజ్యాలు విస్తరించుకోవడం కోసమో, అధికారాన్ని హోదాగా అనుభవించడం కోసమో రాజకీయాల్లోకి రాలేదు. ఓ ప్రత్యేక లక్ష్యం కోసం రాజకీయాల్లోకి వచ్చా. ఇలాంటి చిల్లర కథనాలకు భయపడే వారు ఎవరూ లేరు. నేను దేనికీ తలవంచను' అని భట్టి చెప్పారు. మీడియా సంస్థల మధ్య ఏం వైరం ఉందో వాళ్లే తేల్చుకోవాలి కానీ, తమ ప్రయోజనాల కోసం రాష్ట్రం, పాలన, ప్రభుత్వం, అధికారులు, మంత్రులను లాగుతామంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఎవరి ప్రతిష్టను దెబ్బతీసేలా ఏ మీడియా సంస్థ కూడా వార్తలు వండి వార్చవద్దని భట్టి హితవు పలికారు. అలా రాయడానికి హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. తానేదో మంత్రుల గురించి వార్తలు రాయించాననే ప్ర చారంలో వాస్తవం లేదని, అలాంటి నీచ రాజకీయాల కోసం కట్టుకథనాలు అల్లించే బలహీన వ్యక్తిత్వం భట్టి విక్రమార్కది కాదని స్పష్టం చేశారు. సీఎం, మంత్రులందరం కలిసి తెలంగాణ విస్తృత ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నామన్నారు.సింగరేణి గనులు తెలంగాణ ప్రజల ఆత్మ అని, అవి రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. ఆ ఆస్తులు, ఆత్మను కాపాడి భవిష్యత్తు తరాలకు అందించడమే తన లక్ష్యమన్నారు. తనకు ఒక బాధ్యత, విధానం ఉంది కనుక ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ మాదిరి ఎలా అంటే అలా మాట్లాడలేనని, రాయలేనని చెప్పారు.

# వాణిజ్య బంధం బలోపేతానికి సహకరించండి

మంత్రి లోకేశ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం స్విస్ కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నామని ఈ సందర్భంగా లోకేశ్ వెల్లడించారు. టెక్నాలజీ, టెక్స్‌టైల్స్, యంత్రాల తయారీ, ఎలక్ట్రానిక్స్, రైలు విడిభాగాల తయారీ, ఫార్మా, పరిశోధనా- అభివృద్ధి, వర్సిటీలతో సహకారం వంటి వాటిలో తాము స్విస్ సహకారం ఆశిస్తున్నామని లోకేశ్ తెలిపారు. స్విస్‌లోని జ్యూరిక్, బాసెల్, బెర్న్, జెనీవా వంటి ప్రఖ్యాత వర్సిటీలతో కలసి రాష్ట్రంలోని వర్సిటీలలో విద్యా అనుసంధానం ద్వారా వివిధ రకాల కోర్సులను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని లోకేశ్ వెల్లడించారు. మెడికల్ డివైజెస్, స్టార్టప్, ఎక్స్ఛేంజీ ప్రోగ్రామ్‌లలో పరస్పర సహకారం కోరుకుంటున్నామని చెప్పారు. గ్లోబల్ స్థాయిలో విస్తరించి ఉన్న తెలుగు డయాస్పోరా రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతోందని మృదుల్‌కు లోకేశ్ వివరించారు. స్విస్‌లో భారత సాంకేతిక ప్రతిభకు మంచి డిమాండ్ ఉందని అన్నారు.రాష్ట్రం నుంచి మరింత మంది నిపుణులను స్విస్‌కు పంపేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. మంత్రి లోకేశ్ అభ్యర్థనపై మృదుల్ సానుకూలంగా స్పందించారు. గత ఏడాది అక్టోబరు ఒకటిన భారత్-యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ మధ్య జరిగిన ట్రేడ్ అండ్ ఎకనామిక్ భాగస్వామ్య ఒప్పందంలో ఇరు ప్రాంతాల మధ్య వాణిజ్య సంబంధాలు బలోపేతమయ్యాయని వెల్లడించారు. రాబోయే 15 ఏళ్లలో భారత్‌లో బిలియన్ డాలర్ల పెట్టుబడులు రానున్నాయని చెప్పారు. భారత్‌లో పది లక్షలమంది యువతకు ఉగ్యోగాలను కల్పించడమే ఈ ఒప్పందం లక్ష్యమని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న చొరవకు తమ సహకారం ఉంటుందని మృదుల్ హామీ ఇచ్చారు.ఏపీలో 11 మంది ఏడుపు గొట్టు బ్యాచ్ ఉందని వైసీపీ ఎమ్మెల్యేలను ఉద్దేశించి మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. యూరప్ తెలుగు డయాస్పోరా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ "పెట్టుబడులు తీసుకువస్తామంటే ఏడుస్తారు. పెట్టుబడుల కోసం సింగపూర్?కు వెళ్తే.. ఏపీకి రావద్దని ఆ ఏడుపుగొట్టు టీం ఈ-మెయిల్స్ పెట్టే పరిస్థితి. కొన్ని కంపెనీలను కలిస్తే ఏపీకి రావొద్దంటూ వారికి కూడా ఈ-మెయిల్స్ పెడుతున్నారు.సీఎం చంద్రబాబునాయుడు ని చూసి సదరు కంపెనీలు వస్తే మాత్రం క్రెడిట్ తీసుకోవాలనుకుంటారు. క్రెడిట్ చోరీ అంటారు. టీం 11 ముఖం చూసి ఎవరైనా రాష్ట్రంలో పెట్ట బడులు పెట్టడానికి వస్తారా?, కోడికత్తికి వారికి క్రెడిట్ ఇవ్వాలి. బాబాయిని లేపేసిన క్రెడిట్ ఇవ్వాలి. చెల్లినీ, తల్లినీ గెంటేసిన క్రెడిట్ ఇవ్వాలి. రూ.700 కోట్ల ప్రజాధనంతో విశాఖలో ప్యాలస్ కట్టుకున్న క్రెడిట్ ఏడుపుగొట్టు టీంకి ఇవ్వాలి." అని ఎద్దేవా చేశారు."ఏపీలో ఉన్న టీం 11' ముఖం చూసి ఎవరైనా పెట్టుబడులు పెట్టడానికి వస్తారా? అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ప్రశ్నించారు. పెట్టుబడుల కోసం తాము ప్రయత్నిస్తుంటే, ఏపీకి రావొద్దని ఆ 'ఏడుపుగొట్టు టీం' కంపెనీలకు ఈ-మెయిల్స్ పెడుతోందని ఆరోపించారు. కోడికత్తి, బాబాయి హత్య, ప్రజాధనంతో ప్యాలెస్ కట్టుకున్న క్రెడిట్ మాత్రమే వారికి దక్కుతుందని ఎద్దేవా చేశారు. దావోస్?లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు స్విట్జర్లాండ్ వెళ్లిన ఆయన, జ్యూరిచ్ లో ఏపీఎన్ఆర్టీ ఆధ్వర్యంలో జరిగిన యూరప్ తెలుగు డయాస్పోరా సమావేశంలో సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, పరోక్ష విమర్శలు గుప్పించారు. "ఏపీలో టీం 11 ఉంది. అర్థమైందా రాజా? అదో ఏడుపుగొట్టు టీం. పెట్టుబడులు తీసుకువస్తామంటే ఏడుస్తారు. పెట్టుబడుల కోసం సింగపూర్ కు వెళితే.. ఏపీకి రావద్దని ఆ ఏడుపుగొట్టు టీం ఈ-మెయిల్స్ పెట్టే పరిస్థితి. కొన్ని కంపెనీలను కలిస్తే ఏపీకి రావొద్దంటూ వారికి కూడా ఈ-మెయిల్స్ పెడుతున్నారు. సీఎం చంద్రబాబు గారిని చూసి సదరు కంపెనీలు వస్తే మాత్రం క్రెడిట్ తీసుకోవాలనుకుంటారు. మళ్లీ క్రెడిట్ చోరీ అంటారు. టీం 11 ముఖం చూసి ఎవరైనా రాష్ట్రంలో పెట్టబడులు పెట్టడానికి వస్తారా? కోడికత్తికి వారికి క్రెడిట్ ఇవ్వాలి. బాబాయిని లేపేసిన క్రెడిట్ ఇవ్వాలి. చెల్లినీ, తల్లినీ గెంటేసిన క్రెడిట్ ఇవ్వాలి.గత 18 నెలల్లో ప్రజా ప్రభుత్వం రూ.23.50 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకుందని, దీని ద్వారా 16 లక్షలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయని లోకేశ్ తెలిపారు.

# కూటమి సర్కార్ ఏపీని డ్రగ్స్ డెన్ గా మార్చేసింది

వైఎస్సార్‌సీపీ నాయకులు కురుసాల కన్నబాబు. డోర్ డెలివరీ స్థాయికి మద్యాన్ని తీసుకొచ్చారని అన్నారు. కూటమి సర్కార్ ఏపీని డ్రగ్స్ డెన్ గా మార్చేసిందని మండిపడ్డారు. లులు కంపెనీపై చంద్రబాబుకు ఎందకంత ప్రేమ అని కన్నబాబు ప్రశ్నించారు.వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కురసాల కన్నబాబు కాకినాడలో మీడియాతో మాట్లాడుతూ.. వేదిక ఏదైనా చంద్రబాబు.. వైఎస్సార్‌సీపీ, వైఎస్ జగన్‌ను తిట్టడానికే వాడుకుంటున్నారు. ఇప్పటి వరకు పరిపాలించిన ముఖ్యమంత్రులలో ఎవరికి క్రెడిబులిటీ ఉందో ప్రజలకు తెలుసు. ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచింది చంద్రబాబు. కరోనా వంటి కష్ట కాలంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసింది వైఎస్ జగన్. ఒక నాయకుడిని ఓడించడం కోసం మూడు పార్టీలు కలిసి కూటమి కట్టడం ఒక చరిత్రే. రూ.500 కోట్లతో ఒక్కో మెడికల్ కళాశాలల్ని కట్టాలని వైఎస్ జగన్ అనుకున్నారు. అవన్నీ వద్దని మెడికల్ కళాశాలల్ని ప్రైవేటీకరణ చేస్తున్నారుఎన్టీఆర్ వర్ధంతిలో చంద్రబాబు తనకు తనకే కీర్తించుకున్నారు. రాష్ట్రంలో పప్పు బెల్లల్లా ఎకరాలకు ఎకరాల భూములను కార్పొరేట్ కంపెనీలను దారదత్తం చేస్తున్నారు. లులు కంపెనీ మీద ఎందుకు మీకు అంత ప్రేమ. విశాఖ హార్బర్ సమీపంలో కోట్లాది రూపాయల విలువైన భూములను నామమాత్రపు లీజుకు లులుకు ఇస్తున్నారు. విజయవాడలో ఆర్టీసి స్థలాన్ని కూడా లులుకు ఇస్తున్నారు. ఉర్సా అనే కంపెనీకి ఎకరా రూ.99 పైసలకే కేటాయించారు. మొత్తం భూమి రూ.99పైసలకే ఇచ్చేస్తానని మంత్రి లోకేష్ అంటున్నారు. భూములు పంచుకునేది మీరు. వైఎస్ జగన్ హయంలో జరిగింది అని ఎలా చెబుతున్నారు. నాయుడుపేట నుండి సత్యసాయి జిల్లా వరకు భూముల పందేరం జరుగుతోంది.కూటమి అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక అని హామీ ఇచ్చారు. ఇప్పుడు రూ.18వేల నుండి రూ.19వేలకు అమ్ముతున్నారు. అడ్డగోలుగా ఇసుకను తినేసిన చరిత్ర టీడీపీది. మీకు ఉన్న మీడియా బలం దేశంలో ఏ రాజకీయ పార్టీకైనా ఉందా?. ఒక మీడియా వ్యక్తికి టీటీడీ చైర్మన్ పదవి, మరో మీడియాకు విశాఖలో భూములు ఇస్తారు. రాష్ట్రంలో మద్య నిషేధం ఎన్టీఆర్ అమలు చేస్తే.. దానిని ఎత్తేసిన చరిత్ర చంద్రబాబుది కాదా?. బెల్టు షాపులకు సృష్టికర్త చంద్రబాబు. రాష్ట్రంలో నకిలీ మద్యం పరిశ్రమగా నడిపిన? చరిత్ర మీది కాదా?. ఈనెల ఒకటో తేదీ నుండి 17 వరకు రూ.17 కోట్ల మద్యాన్ని అమ్మారు. ఈ సంక్రాంతి లిక్కర్ సిండికేట్లకు సంక్రాంతి అయ్యింది. డోర్ డెలివరీ స్థాయికి మద్యాన్ని తీసుకువచ్చారు. గంజాయితో పాటుగా ప్రమాదకర మాదక ద్రవ్యాలు లభ్యమవుతున్న పరిస్దితి రాష్ట్రంలో ఉంది.ఏపీలోనే కాదు?.. ఈ దేశంలోనే వైఎస్ జగన్ శక్తివంతమైన నాయకుడు. చరిత్ర వక్రీకరించి.. ఒక కులమే ఆరాధనీయ కులం అని చెప్పుకుంటుంది. సంక్రాంతే కమ్మేవారి పండుగ అని చెప్పుకునే పరిస్థితి వచ్చింది. సూర్య సిద్దాంతం, ఆర్యభట్ట సిద్ధాంతం నుండి సంక్రాంతి ప్రస్తావన ఉంది. సంక్రాంతి ఒక కులానికి, ప్రాంతానికి సంబంధించినది కాదు. జానపదాల్లోను, శ్రీనాధుడు, అన్నమయ్య రచనలలోను సంక్రాంతి ప్రస్తావన ఉంది అని అన్నారు. ఇప్పటివరకు ఆ పదవిలో ఉన్న జగత్ ప్రకాశ్ నడ్డా స్థానంలో ఆయన నియమితులయ్యారు. క్షేత్రస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు జరిగిన విస్తృతమైన అంతర్గత ఎంపిక ప్రక్రియ తర్వాత పార్టీ ఈ నిర్ణయం తీసుకుంది.45 ఏళ్ల నితిన్ నబిన్‌కు పార్టీ పగ్గాలు అప్పగించడం, రాబోయే ఎన్నికల వ్యూహంలో కీలక భాగంగా కనిపిస్తోంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అస్సాం, ఉత్తరప్రదేశ్‌లలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలతో పాటు 2029 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, సంస్థాగత బలోపేతానికి, తరాల మార్పునకు బీజేపీ ప్రాధాన్యత ఇస్తోందనడానికి ఈ నియామకం ఒక సంకేతమని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి .

# విదేశీ విద్య అభ్యసించేవారికి ప్రభుత్వ గ్యారెంటీతో రుణాలు ఇస్తాం

అభివృద్ధి చెందినట్లు తాను భావిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. దావోస్ పర్యటనలో భాగంగా తొలిరోజు జ్యూరిచ్ లో ఏర్పాటు చేసిన తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 20 దేశాల నుంచి కుటుంబాలతో సహా హాజరైన ప్రవాసాంధ్రులతో ఆత్మీయంగా ముచ్చటించారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని వారికి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ఒకప్పుడు దావోస్‌కు వస్తే భారతీయులు, ముఖ్యంగా తెలుగువారు కనిపించేవారు కాదు. కానీ ఇప్పుడు ఇక్కడి వాతావరణం చూస్తుంటే విజయవాడలోనో, తిరుపతిలోనో ఉన్నట్లు అనిపిస్తోంది. ఇది ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది" అని అన్నారు. ప్రపంచంలోని 195 దేశాల్లో తెలుగువారు ఉన్నారని, 148 దేశాల్లో ఎన్నార్టీ వ్యవస్థను ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.

ఎన్నార్టీల కోసం రూ. 50 కోట్ల కార్పస్ ఫండ్

ప్రవాసాంధ్రులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. "భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేస్తుంటే, ఒకరు ఉద్యోగం చేస్తూ మరొకరు వ్యాపారం ప్రారంభించండి. 'ఒన్ ఫ్యామిలీ-ఒన్ ఎంటర్?ప్రెన్యూర్' అనేది మన విధానం. ఏపీలో వ్యాపారాలకు అపార అవకాశాలున్నాయి" అని సూచించారు. ఎన్నార్టీలను ప్రోత్సహించేందుకు రూ. 50 కోట్ల కార్పస్ ఫండ్?ను ఏర్పాటు చేస్తున్నట్లు కీలక ప్రకటన చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా అవసరమైన మార్గనిర్దేశం చేస్తామని హామీ ఇచ్చారు."గతంలో నేను విజన్ 2020, ఐటీ గురించి మాట్లాడినప్పుడు చాలామంది విమర్శించారు. కానీ ఆనాటి నిర్ణయాల వల్లే నేడు తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే నంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది, అని ధీమా వ్యక్తం చేశారు. లోకేశ్, రామ్మోహన్ నాయుడు వంటి యువతకు ప్రభుత్వంలో, పార్టీలో ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.

ఏపీకి పెట్టుబడుల వెల్లువ

రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టడంపై మాట్లాడుతూ, "విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించడం సాధ్యమా అని చాలామంది ఆందోళన చెందారు. కానీ కేవలం 18 నెలల కాలంలోనే రాష్ట్ర బ్రాండ్?ను పునరుద్ధరించాం. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో ముందుకు వెళ్తున్నాం" అని వివరించారు. రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయని, దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయని తెలిపారు. గూగుల్, ఆర్సెల్లార్ మిట్టల్ (రూ. 1 లక్ష కోట్లు), ఏఎం గ్రీన్ (10 బిలియన్ డాలర్లు) వంటి భారీ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నాయని పేర్కొన్నారు. "ప్రస్తుతం రూ. 22 లక్షల కోట్ల పెట్టుబడులపై కసరత్తు చేస్తున్నాం. ఇది పూర్తయితే 20 లక్షల ఉద్యోగాలు వస్తాయి" అని చెప్పారు.

టెక్నాలజీతో సరికొత్త భవిష్యత్తు

భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని చంద్రబాబు తెలిపారు. "లిచెన్?స్టైన్ లాంటి చిన్న దేశం టెక్నాలజీతోనే సంపన్న దేశంగా మారింది. అందుకే మనం కూడా క్వాంటం, ఏఐ, స్పేస్, డ్రోన్ టెక్నాలజీలను ప్రోత్సహిస్తున్నాం" అని అన్నారు. డ్రోన్ల ద్వారా వ్యవసాయ, వైద్య రంగాల్లో సేవలు అందిస్తామని, డ్రోన్ ఆపరేషన్లకు అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసే బాధ్యతను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తీసుకోవాలని కోరారు. ఎలక్ట్రానిక్స్, హెల్త్ డివైసెస్, ఫార్మా రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు.

విదేశీ విద్యకు ప్రభుత్వ గ్యారెంటీ

విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే విద్యార్థులకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "ప్రపంచంలోని అత్యుత్తమ యూనివర్సిటీల్లో చదువుకునేందుకు ప్రభుత్వ గ్యారెంటీతో 4 శాతం వడ్డీకే రుణాలు ఇప్పిస్తాం. చదువుకోవాలనుకునే ప్రతి ఒక్కరినీ చదివించడం మా బాధ్యత" అని ప్రకటించారు. తిరుపతిలో ఐఐటీ-ఐఐఎసచవతీచఆర్ భాగస్వామ్యంతో 'ఏపీ ఫస్ట్' పేరుతో అత్యాధునిక పరిశోధన కేంద్రాన్ని స్థాపిస్తున్నట్లు వెల్లడించారు.

జ్యూరిచ్‌లో తెలుగు పండుగ వాతావరణం

ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. 20 ఐరోపా దేశాల నుంచి తరలివచ్చిన తెలుగు కుటుంబాలు ఉల్లాసంగా పాల్గొన్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్నార్టీలు అందించిన సహకారాన్ని చంద్రబాబు ప్రత్యేకంగా ప్రశంసించారు.

# మేడారంలో ఏఐ.. అత్యాధునిక డ్రోన్ వ్యవస్థతో నిఘా

ఇందు కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత డ్రోన్ వ్యవస్థ, జియో ట్యాగింగ్ ట్రాకింగ్ సిస్టంతో పాటు 13 వేల మంది పోలీసు సిబ్బంది బందోబస్తు, 12 క్రైం డిటెక్షన్ బృందాల సభ్యులు శాంతి భద్రతలను పర్యవేక్షించనున్నారు. టీజీ క్వెస్ట్ పేరుతో అభివృద్ధి చేసిన ఏఐ ఎనేబుల్డ్ డ్రోన్ పోలీసింగ్ సిస్టమ్‌ను మేడారం మహాజాతరలో మొదటిసారి వినియోగించనున్నారు. ఈ డ్రోన్లు జన సమూహం, ట్రాఫిక్? నియంత్రణ, భద్రతా పర్యవేక్షణలో కీలక పాత్ర పోషిస్తాయి. 'మేడారం 2.0'గా పిలుచుకునే ఈ వ్యవస్థలో నెక్స్ట్ జనరేషన్ ఏఐ ఎనలిటిక్స్, డ్రోన్ ఆధారిత సర్వైలెన్స్?లను ఇంటిగ్రేట్? చేశారు. ఇవి జన సమూహంలో ఆకస్మిక రద్దీ, తొక్కిసలాట ప్రమాదాలు, ట్రాఫిక్ జామ్ వంటి సమస్యలను గుర్తించి అప్రమత్తం చేస్తాయి.

తప్పిపోయిన వారి జాడ కోసం..

మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చిన భక్తులు తప్పిపోతే వారి జాడను తెలుసుకునేందుకు వొడా ఫోన్, ఐడియాతో కలిసి పోలీసులు జియో ట్యాగ్ ఆధారిత ట్రాకింగ్ సిస్టమ్‌ను ప్రవేశ పెట్టారు. జాతరకు వచ్చే భక్తుల్లో పిల్లలు, వృద్ధులు, దివ్యాంగులకు పస్రా, తాడ్వాయి మార్గాల్లో క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రిస్ట్ బ్యాండ్లు ఇవ్వనున్నారు. తప్పిపోయిన వ్యక్తుల ఆచూకీని వీటిద్వారా గుర్తిస్తారు. ఈ విధానం శబరిమలలో విజయవంతమైందని అధికారులు చెబుతున్నారు. మహాజాతర కోసం పోలీసులు ఏర్పాటు చేస్తున్న టెక్నాలజీ సర్వైలెన్స్‌లో సుమారు 13 వేల మంది విధులు నిర్వర్తించనున్నారు. జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా హీలియం బెలూన్లకు అమర్చిన పాన్? టిల్ట్? జూమ్? కెమెరాలు పరిశీలిస్తాయి. మేడారం మహాజాతరలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 12 క్రైమ్ డిటెక్షన్ బృందాలను రంగంలోకి దింపనున్నారు. అలాగే పాత నేరస్థుల గుర్తింపునకు ఆస్పత్రి ప్రాంగణాలు, పార్కింగ్? స్థలాల వద్ద ఫేస్? రికగ్నిజేషన్? సాంకేతికతను వినియోగించనున్నారు.మేడారంసమ్మక్క- సారలమ్మ మహా జాతరకు వారం రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. దీంతో పోలీసులు అత్యాధునిక టెక్నాలజీతో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు సన్నద్ధమయ్యారు. ఈనెల 28 నుంచి 31 వరకు జరగనున్న ఈ మహాజాతరకు లక్షలాది మంది భక్తులు పాల్గొనే అవకాశం ఉంది. ఇందు కోసం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) ఆధారిత డ్రోన్ వ్యవస్థ, జియో ట్యాగింగ్ ట్రాకింగ్ సిస్టంతో పాటు 13వేల మంది పోలీసు సిబ్బంది బందోబస్తు, 12క్రైం డిటెక్షన్ బృందాల సభ్యులు శాంతి భద్రతలను పర్యవేక్షించనున్నారు.టీజీ క్వెస్ట్ పేరుతో అభివృద్ధి చేసిన ఏఐ ఎనేబుల్డ్ డ్రోన్ పోలీసింగ్ సిస్టమ్‌ను మేడారం మహాజాతరలో మొదటిసారి వినియోగించనున్నారు. ఈ డ్రోన్లు జన సమూహం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా పర్యవేక్షణలో కీలక పాత్ర పోషిస్తాయి. 'మేడారం 2.0'గా పిలుచుకునే ఈ వ్యవస్థలో నెక్స్ట్ జనరేషన్ ఏఐ ఎనలిటిక్స్, డ్రోన్ ఆధారిత సర్వైలెన్స్‌లను ఇంటిగ్రేట్ చేశారు. ఇవి జన సమూహంలో ఆకస్మిక రద్దీ, స్టాంపెడ్ ప్రమాదాలను, ట్రాఫిక్ జామ్‌లను, మిస్సింగ్ పర్సన్స్ వంటి సమస్యలను గుర్తించి అలర్ట్ చేస్తాయి.మహాజాతరలో మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చిన భక్తులు తప్పి పోతే వారి జాడను తెలుసుకునేందుకు వోడా ఫోన్, ఐడియాతో కలిసి పోలీసులు జియో ట్యాగ్ ఆధారిత ట్రాకింగ్ సిస్టమ్‌ను ప్రవేశ పెట్టారు. జాతరకు వచ్చే భక్తుల్లో పిల్లలు, వృద్ధులు, దివ్యాంగులకు పస్రా, తాడ్వా యి మార్గాల్లో క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రిస్ట్ బ్యాండ్లు ఇవ్వనున్నారు. తప్పిపోయిన వ్యక్తుల ఆచూకీని ఇవి వెంటనే కనుగొంటాయి.

## జాతీయ రహదారి పనుల్లో భద్రతా నిబంధనలు పాటించాలి



**జి.మాడుగుల జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** జాతీయ రహదారి పనుల్లో భద్రత నియమాలు పాటించాలని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు భీమన్న తెలిపారు. ఈ సందర్భంగా జి.మాడుగుల తాహసిల్దార్ రాజ్ కుమార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. జాతీయ రహదారి 516ఈ నిర్మాణంలో భాగంగా జి.మాడుగుల మండల పరిధిలోని వంజరి పంచాయతీ కృష్ణాపురం నుంచి కే కోడాపల్లి గ్రామం వరకు రోడ్డు పనులు గత కొద్ది కాలంగా కొనసాగుతున్నాయనీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు డైవర్షన్లు, సరైన సూచిక బోర్డులు, భద్రతా ఏర్పాట్లు లేకుండా ఉండటంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని, తరచూ ప్రమాదాలు సంభవించే పరిస్థితి ఏర్పడిందన్నారు. పనుల కారణంగా ఎగసిపడుతున్న దుమ్ము--దూళి వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. గ్రామాల్లోని దుకాణాల్లో విక్రయించే ఆహార పదార్థాలు దుమ్ముతో కలుషితమవుతున్నాయని, వాటిని వినియోగించడం వల్ల ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని జనసేన నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. రహదారి పనుల్లో భాగంగా నీటిని చల్లడం, సేఫ్టీ బారికేడ్లు ఏర్పాటు చేయడం, హెచ్చరిక బోర్డులు పెట్టడం వంటి కనీస చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు భద్రతా నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. దీనిపై జాతీయ రహదారి అధికారులను వివరణ కోరగా రహదారి భద్రత నియమాలు పాటిస్తున్నామని, దుమ్ము పైకి లేవకుండా నీటిని చల్లుతున్నట్లు, రోడ్డు డైవర్షన్లు ఇస్తున్నామని సమాధానం చెప్పారు.

## గుండుపోటుతో కొయ్యూరు తహసీల్దార్ ప్రసాద్ మృతి



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా కొయ్యూరు మండల తహసీల్దార్ ఎస్ ఎల్ వి ప్రసాద్ గుండెపోటుతో మృతి చెందారు. ఒక్కసారిగా తహసీల్దార్ మృతి చెందినట్టు వచ్చిన వార్త మండల సిబ్బందితో పాటు ఇదే రోజు కలెక్టర్ వి సి ఉన్న నేపథ్యంలో మండల పరిధిలో పనిచేసే అందరు విఆర్ ఓ లు అప్పటికే కార్యలయానికి చేరి ఉండటం,తహసీల్దార్ అకస్మాత్ గా మృతి చెందినట్టు సమాచారం తో ఒక్కసారిగా అందరూ షాక్ అయినట్టు తెలిపారు.ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కొయ్యూరు మండల తహసీల్దార్ గా పనిచేస్తున్న ఎస్ ఎల్ వి ప్రసాద్ ఈ రోజు కలెక్టర్ వి సి ఉదయమే 10 గంటలకే ఉన్న నేపథ్యంలో ఆయన నర్సీపట్నం నుండి కొయ్యూరు తన కారులో వస్తుండగా మార్గ మధ్యలో చాతిలో నొప్పి వస్తున్న సంకేతకం తో ఆయన కార్యాలయ సమీపంలోకి వచ్చే టైమ్ కు నొప్పి ఎక్కువ కావటంతో రాజేంద్రపాలెం పి హెచ్ సి కి వెళ్లి వైద్యం కోసం వెళ్లి సి చూపించుకోగా అక్కడ డాక్టర్లు తహసీల్దార్ కు సిపి ఆర్ చేసినప్పటికీ ఫలితం లేదని అప్పటికే తహసీల్దార్ మృతి చెందినట్టు డాక్టర్లు తెలిపారు. ఆయన మృతి పట్ల మండలంలో ఇక్కడే పి హెచ్ సి లో వైద్యం పొందుతూ మృతి చెందటం తీవ్ర విషాద శాయలు అలముకున్నాయి. తహసీల్దార్ మృతితో కార్యాలయ ఉద్యోగులు ఒక్కసారిగా తీవ్ర మనస్తాపం చెందారు.

**మృత దేహాన్ని స్వగ్రామం తరలింపు.**

గుండెపోటు తో మృతి చెందిన తహసీల్దార్ డెడ్ బాడీ (మృతదేహాన్ని)నీ అతని స్వగ్రామమైన తూ. గో. జిల్లా ధవికేశ్వరం కు మంగళవారం మధ్యాహ్నం డిప్యూటి తహసీల్దార్ కుమారస్వామి ప్రత్యేక వాహనం (ఐటిడిఏ అంబులెన్స్) ను ఏర్పాటు చేసి రెవెన్యూ సిబ్బంది తో తరలించారు.

## దామచర్ల జనార్ధన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వైపాలెం టిడిపి నాయకులు



**యర్రగొండపాలెం జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు శాసనసభ్యులు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ దామచర్ల జనార్ధన్ పుట్టినరోజు సందర్భంగా ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు దామచర్ల జనార్ధన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువలతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా అభివృద్ధికి శక్తివంతనగా కృషి చేస్తున్న ఏకైక నాయకుడు దామచర్ల జనార్ధన్ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యాడ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, పుల్లలచెరువు మండల కన్వీనర్ పోట్ల గోవిందు, టిడిపి నాయకులు కేశనపల్లి మల్లికార్జునరావు, పయ్యావుల ప్రసాద్, పాలడుగు వెంకట కోటయ్య, కాకర్ల కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హటకేశ్వరం శిఖరేశ్వరం వద్ద గలటాయిలెట్స్. భక్తులకు అందుబాటులోకి తెస్తామని. డిఎఫ్ ఓ,విగ్నేష్ అప్పావు తెలిపారు!





**శ్రీశైలం జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** ఆత్మకూర్ డిఎఫవ ఆఫీస్ నందు, డిఎఫచవతీతీచ విగ్నేష్ అప్పావు ను. కొమురం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం. గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం.కలిసి వినతి పత్రం ఇచ్చి ఆయనతో మాట్లాడుతూ శ్రీశైలం రేంజ్ పరిధిలో హాటకేశ్వరం మరియు సాక్షి గణపతిప్రారంభించారు శిఖరం వద్ద గల టాయిలెట్స్ అటవీ శాఖ ఆధ్వర్యంలో వారి ఆధ్వర్యంలో నియమించారు అవి నిర్మాణం చేసి చాలా రోజులు అయినయి. అయితే శ్రీశైలం దర్శనార్థం వచ్చే మహిళలు టాయిలెట్స్ కి!వెళ్లాలంటే అడవిలోకి పోవాల్సి వస్తుంది మహిళల యందు,దయవుంచి తమ పరిధిలో కట్టినటువంటి శిఖరం హఠకేశ్వరం వద్దగల ప్రధానంగా శివరాత్రి ఉగాది పండగలకు వేలాదిమంది భక్తులు శిఖరం మరియు హఠకేశ్వరం వద్ద నిర్మించిన టాయిలెట్స్! దర్శనానికి వచ్చిన మహిళలు టాయిలెట్ల లేకతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి యందు దయ ఉంచి కట్టిన బాత్రూంసమస్యలపై. సంబంధించిన అధికారి శ్రీశైలం రేంజర్ తో మాట్లాడుతూ, శ్రీశైలం వచ్చేభక్తులకు ప్రధానంగా మహిళలకు ఇబ్బందికరంగా లేకుండా టాలెట్లు ప్రారంభించాలని. సంబంధించిన అధికారులకు చెప్పడం జరిగింది! మంచినీళ్లు పైప్ లైన్ మరియు సంపు త్వరలో పూర్తిచేసి ప్రారంభించేలా చూస్తానని డిఎఫవ అప్పావ్ కు శ్రీశైలం రేంజర్వ,రించడం జరిగింది ఈ సందర్భంగా వారిని కలిసిన వారిలో నూకరాజు రిపోర్టర్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## చైల్డ్ హుడ్ గ్రూప్ సేవలను పూర్వపు విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

మండల టీడీపీ పార్టీ అధ్యక్షులుని చైల్డ్ హుడ్ గ్రూప్ సభ్యులు ఘనంగా సన్మానం.



**గొలుగొండ, అనకాపల్లి జిల్లా జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** ఉన్న ఊరు కన్న తల్లీ అంటూ అంటూ , వింటామని..ఇక్కడ హై స్కూల్ లో చదివిన చైల్డ్ హుడ్ గ్రూప్ సభ్యులు చేసే సేవా కార్యక్రమంతో స్వయంగా చూస్తున్నామని మండల టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు మరియు మండల పార్టీ అధ్యక్షులు చిటికెల తారక వేణు గోపాల్ కొనియాడారు. గొలుగొండ మండలం కృష్ణాదేవిపేట( పూర్వపు విద్యార్థులు సంఘం) చైల్డ్ హుడ్ గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అల్లూరి సీతారామరాజు స్మారక పార్క్ వద్ద చైల్డ్ హుడ్ గ్రూప్ సభ్యులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ అధ్యక్షులు తారక వేణు గోపాల్ ను ఈ సంఘం అధ్యక్ష,కార్యదర్శులు పోతల శ్రీరామ్మూర్తి, చైతన్యబాబు, పూర్వపు విద్యార్థులు అర్జునరావు, ధలే సత్యనారాయణ , పివి రమణ, వబ్బులరెడ్డి శ్రీను మరియు చోద్యం పిఏసిఎస్ అధ్యక్షులు చిటికెల సాంబమూర్తి ఎల్ వి రమణ, చిటికెల రామచంద్రమూర్తి, ఎల్ వి రమణ తదితరులు పార్టీ అధ్యక్షులను దుశాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వేణు గోపాల్ మాట్లాడుతూ గత 21 సంవత్సరాలుగా చైల్డ్ హుడ్ గ్రూప్ ఆధ్వర్యంలో చేపట్టే పలు సేవా కార్యక్రమాలను ఆయన కొనియాడారు. ఒకే పాఠశాలలో చదివి దిగువ స్థాయి విధ్యార్థుల క్రీడలు, స్థానిక సమస్యల పట్ల స్పందిస్తూ సహాయసహకారాలను అందించే ఈ చైల్డ్ హుడ్ గ్రూప్ సంఘానికి భవిష్యత్ లో మరింత గుర్తింపు వచ్చేటట్టు సభ్యులు ముందుకు రావాలని, చదివిన బడి, ఉన్న ఊరు కన్న తల్లీగా భావించే మీలాంటి సినియర్స్ ను మిగతా పూర్వపు విధ్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని గ్రామానికి, పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ చైల్డ్ హుడ్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు..

## పారుమంచాల గ్రామంలో డ్రైనేజీ కాలువలు పనులకు భూమి పూజ కార్యక్రమం

గ్రామ అభివృద్ధి నా లక్ష్యం...

పారుమంచాల సర్పంచ్ మాధవరం. ప్రకాశం......



**నందికొట్కూరు జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** జూపాడు బంగ్లా మండలం పారుమంచాల గ్రామంలో బుధవారం రోజు ఎస్సి కాలనీలో డ్రైనేజీ కాలువలకు భూమి పూజ సర్పంచ్ మాధవరం.ప్రకాశం ఆధ్వర్యంలో గ్రామ సెక్రెటరీ శాలు భాష ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం కర్ణ,మండల అధ్యక్షులు రంగస్వామి, రంగన్న,కాలనీ వాసులతో కలిసి భూమి పూజ నిర్వహించారు.అనంతరం పారు మంచాల సర్పంచ్ మాధవరం. ప్రకాశం మాట్లాడుతూ గ్రామంలో అన్ని ఏరియాల్లో అభివృద్ధి చేస్తూ శాశ్వితంగా సమస్య లేకుండా ఉండాలనే ఉద్దేశంతో ఎస్సీ కాలనీలో డ్రైనేజీ కాలువలు చేపట్టుతున్నామని ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పైసా అభివృద్ధికొరకే ఖర్చు చేస్తున్నానని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోరుకునేవారు అభివృద్ధికి సహకరించాలన్నారు కుల మతాలకు రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేయడమే నా ధ్యేయమన్నాడు ఈ కార్యక్రమంలో నా గేశం.రాముడు, మునిస్వామి, మద్దిలేటి, చింతలయ్య, బాలస్వామి, చిన్న చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు

## 450 మంది దివ్యాంగులకు న్యాయం చేయండి



**నందికొట్కూరు జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని పగిడ్యాల రోడ్డులో గల సర్వే నెంబర్ 229లో దివ్యాంగులకు ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలపై వివాదం కొనసాగుతోంది. 2004లో అప్పటి ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి 'కోటి వరాలు' పథకం కింద 450 మంది దివ్యాంగులకు ఇళ్ల స్థలాల పట్టాలను మంజూరు చేశారు. అయితే ఈ భూమి దేవదాయ శాఖ పరిధిలోనిదని పేర్కొంటూ అధికారులు అక్కడ బోర్డు ఏర్పాటు చేయడంతో సమస్య తలెత్తింది. దీనిపై స్పందించిన దివ్యాంగులు మంగళవారం స్థలానికి చేరుకుని పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. దివ్యాంగుల హక్కుల పోరాట సంఘం అధ్యక్షులు ఎమ్.నాగన్న మాట్లాడుతూ, ఈ అంశంపై 2025లో లోకాదలత్ ద్వారా కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. అలాగే సమస్యను గతంలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. నంద్యాల ఎంపీ శబరి స్పందిస్తూ ఇళ్ల స్థలాలకు లేఅవుట్ వేసి మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమస్యపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి దివ్యాంగులకు న్యాయం చేయాలని వారు కోరారు. 450 మంది దివ్యాంగులను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సంఘం కోశాధికారి శేషమ్మ, గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ శేక్షావలి, కార్యదర్శి వెంకటేశ్వరమ్మతో పాటు పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

## పొట్టిక జై విష్ణు వర్ధన్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరికి కృతజ్ఞతలు



**కొయ్యూరు అల్లూరి జిల్లా జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందిన పొట్టిక జై విష్ణువర్ధన్ కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన లక్ష 49 వేల చెక్కును అందివ్వడం జరిగిందని కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ కు నిశెట్టి జోగారావు, మాజీ వైస్ ఎంపీపీ కూనిశెట్టి దివాణం యూనిట్ ఇంచార్జ్ పూనిశెట్టి సత్తిబాబు గ్రామ కమిటీ అధ్యక్షులు కూనిశెట్టి అప్పారావు తెలిపారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడిన ఆడాకుల పంచాయితీ కించెల గ్రామానికి చెందిన జై విష్ణువర్ధన్ పరిస్థితి పై పాడేరు నియోజకవర్గం ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి కొయ్యూరు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు కు తెలియజేయడంతో వారి సారధ్యంలో విష్ణువర్ధనకు హాస్పటల్ ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు అయ్యిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కూడా బ్రహ్మాజీ క్యారపు రాంబాబు కూలిశెట్టి బ్రహ్మ రాజు సాగరి లోవరాజు ఆకుల రాజబాబు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ లంక లోవరాజు గుల్ల జోగిరాజు మాకిరెడ్డి రమణ బోలెం తలుపులు తదితరులు పాల్గొన్నారు

## రామవరంలో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కోరిన రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు సగర సంఘ పెద్దలు



**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో సగర కాలనీలోని రామకోవిల శిధిలావస్థలో ఉండడంతో అక్కడ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించాలని మంగళవారం రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు తో సగర సంఘ పెద్దలు రావులమ్మ నగర్ లో గల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రును కలిసి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం వారి భాగస్వామ్యంతో శ్రీవారి ట్రస్టు ద్వారా వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామ పెద్దలందరూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, రామవరం మాజీ సర్పంచ్ మండపాక చిన్న సగర సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతోవాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు



**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరావు (కొండబాబు) అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా కూటమి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యులను గుర్తించి వారిని అన్ని విధాల ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు ధన్యవాదాలు తెలిపారు. అధిక సంఖ్యలో ఆర్యవైశ్య మహిళలు హాజరై అభిషేకాలు, పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కొత్త బైరవకృష్ణ, మానేపల్లి బంగారాజు, బోండా నూకబాబు, కొత్త శ్రీరామ కృష్ణ (రాము), కంచర్ల బాబు, వి నాగసత్య, దారా శ్రీనివాస్, నిట్టల శ్రీనివాస్, వెంకటా ప్రగడ రాధాకృష్ణారావు, జగ్గంపేట వాసవి క్లబ్ ఆర్యవైశ్య సభ్యులు మహిళా సోదరిమణులు పాల్గొన్నారు.

## అమరులైన సిపిఐ నాయకుల కుటుంబ సభ్యులకు సన్మానం

అల్లూరు జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ





**కో య్యూరు అల్లూరి జిల్లా జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీలో ఉంటూ గిరిజన ప్రాంత ప్రజల సమస్యలు కోసం పోరాడుతూ అమరులైన నాయకులు సేవలు వెల కట్టలేనివని అల్లూరి జిల్లా సిపిఐ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలో వెలగల పాలెం పంచాయితీలో గల రావిమాని పాలెం గ్రామానికి చెందిన కామ్రేడ్ ఎస్ వి సుబ్బారావు భార్య మాజీ సర్పంచ్ కొండమ్మ ను, సిపిఐ పార్టీ బృందం సన్మానించారు. ఈ సందర్భంగా పుట్టుక సత్యనారాయణ మాట్లాడుతూ స్వర్గీయ కామ్రేడ్ సుబ్బారావు నిత్యం ప్రజల సమస్యలపై గలమెత్తుతూ వాటి పరిష్కారానికి ఎంతగానో కృషి చేసే వారిని గుర్తు చేశారు. ఇటీవల రంపచోడవరం లో నిర్వహించిన భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరు జిల్లా రెండవ మహాసభల్లో అమరులైన కామ్రేడ్ల కుటుంబ సభ్యులను సన్మానించడం జరిగిందని తెలిపారు దానిలో భాగంగానే నేడు మాజీ సర్పంచ్ కొండమ్మ ను సన్మానించామని తెలిపారు. అలాగే సుబ్బారావు జ్ఞాపకార్థం నిమిత్తం మెమొంటోలను అందజేశారు. అదే గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు శ్యామల లోవరాజును పరామర్శించారు ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు ఇరవాడ దేముడు మండల సిపిఐ కార్యదర్శి ఉల్లి సూరిబాబు, మాజీ సర్పంచ్ కుడుముల రాజు, సిపిఐ నాయకులు ధన్యంరాజు కనకరాజు మాదల సత్యనారాయణ పాల్గొన్నారు

## వీబీ-జీ రామ్‌జీ పథకం పై వినూత్న రీతిలో ప్రచారం

ఎం మాకవరం ఫీల్డ్ అసిస్టెంట్ సుర్ల భూ మయ్య





**కొయ్యూరు అల్లూరి జిల్లా జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** వీబీ-జీ రామ్ జీ పథకం పనులకు వేతనదారులు అందరూ వెళ్లాలని ఆ పథకం క్షేత్రస్థాయి ఉద్యోగులు వినూత్న రీతిలో ప్రచారం చేపడుతున్నారు. ఇందులో భాగంగా కొయ్యూరు మండలంలోని ఎం.మాకవరం పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ సుర్ల భూమయ్య మంగళవారం నడింపాలెం, పనసలపాడు తదితర గ్రామాల్లో వినూత్న రీతిలో ప్రచారం చేపట్టారు. మోటార్ బైక్?పై గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ మైక్ తో ప్రచారం చేశారు. సంక్రాంతి పండుగ పూర్తి అయిన నేపథ్యంలో వేతనదారులందరూ వీబీ-జీ రామ్?జీ పథకంలో 100 రోజుల పనిని పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. పనికి వెళ్లి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఈ నెల 25వ తేదీన సూర్యారావుపేట లో దొమ్మేటి వెంకట రెడ్డి విగ్రహావిష్కరణ, భారీ అన్న సమారాధన



**ఆలమూరు, జనవరి 20(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండల పరిధిలోని సూర్యారావు పేట లో ప్రముఖ సామాజిక కార్యకర్త, విద్యావేత్త, కుల నాయకుడు అయిన దొమ్మేటి వెంకట రెడ్డి విగ్రహావిష్కరణ ఈనెల 25వ తేదీన కార్మిక శాఖ మంత్రి వర్యులు వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వారిచే ఉదయం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరుగును.అనంతరం వచ్చిన వారందరికీ మధ్యాహ్నం భారీ అన్న సమారాధన జరుగును.దొమ్మేటి వెంకట రెడ్డి (1853–1928) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త,వ్యాపారి,విద్యావేత్త, మరియు కుల నాయకుడు.ఆయన ఈడిగ/ఈంద్ర కులాన్ని 'శెట్టిబలిజ'గా గుర్తించేందుకు కృషి చేసి,విద్య, సామాజిక సంస్కరణలలో కీలక పాత్ర పోషించారు. కోనసీమలోని అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామంలో ఆయన నిర్మించిన చారిత్రక భవనం (మెడ) ప్రసిద్ధి చెందింది. ఆయన జననం మరియు విద్య: 1853 మార్చి 23న తూర్పుగోదావరి జిల్లా, బోడసకుర్రులో జన్మించారు,అమలాపురంలోని ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు.సామాజిక మరియు కుల సంస్కరణలు:1920లో కుల సమావేశాన్ని నిర్వహించి, ఈడిగ/ఈంద్ర కులాన్ని శెట్టిబలిజగా పిలవాలని తీర్మానించారు, ఇది సామాజిక గుర్తింపులో ముఖ్యమైన మార్పు.విద్యా సేవ: గాంధీజీ కంటే ముందే వయోజన విద్యను ప్రారంభించారు,విద్యాభివృద్ధికి కృషి చేశారు, ఆయన పేరుతో పేరూరులో ఒక ఉన్నత పాఠశాల కూడా ఉంది. అలాంటి మహోన్నతమైన వ్యక్తి విగ్రహావిష్కరణ సూర్యారావుపేటలో జరగడం చాలా ఆనందంగా ఉందని సూర్యారావుపేట నివాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఆలమూరు మండలంలోని మీడియా మిత్రులందరూ తప్పనిసరిగా రావలసిందిగానూ, విందు భోజనాలను ఆరగించవలసిందిగా విగ్రహ కమిటీ నాయకులు కోరుచున్నారు.

## చందోలులో అనుమన స్పందంగా మహిళ మృతి

హత్య అని ఆరోపిస్తున్న బంధువులు



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టలవాని పాలెం మండలం లోని చందోలు పెద హరిజన వాడ కు చెందిన మండే భూలక్ష్మీ 70 శనివారం మధ్యాహ్నం నుండి కనిపించడం లేదు అని చందోలు పోలీస్ స్టేషన్లో బందువులు మీ సింగ్ కేసు (కంప్లీట్) నమోదు చేశారు ఇది ఇలా ఉండగా మీస్ అయినా మండే భూలక్ష్మీ చందోలు వంతెన క్రింద తూములో శవమై కనిపించింది అయితే కుటుంబ సభ్యులు భూలక్ష్మిని హత్య చేసి ఉంటారని ఆమె వద్ద నగదు ఉన్నాయని నగదు కోసం హత్య చేసి ఉంటారనిఅనుమానం వ్యక్తం చేస్తున్నారు పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు చందోలు ఎస్సై మర్రి వెంకట శివప్రసాద్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## వెలుగు రుణాలను చెల్లించాలి... లేకపోతే నోటీసులు ఇస్తాం

ఏపీఎం భద్రరావు.



**జి.మాడుగుల, జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల వెలుగు ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని లేనిపక్షంలో డిమాండ్ నోటీసులు పంపిస్తామని వెలుగు ఏపిఎం భద్రరావు తెలిపారు. జి.మాడుగుల మండల కేంద్రంలో మంగళవారం వెలుగు పరిధిలోని సీసీలు, వీవోలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీఎం భద్రరావు మాట్లాడుతూ రుణాలు తీసుకున్న వారు తప్పనిసరిగా సకాలంలో చెల్లింపులు చేయాలని, నిర్లక్ష్యం వహించవద్దని హితవు పలికారు. మహిళలు స్త్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకుని తమ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవాలని తెలిపారు. వెలుగు ద్వారా ఇప్పటివరకు తీసుకున్న కొన్ని రుణాలు సమయానికి చెల్లించకపోవడం గమనించామన్నారు. ముఖ్యంగా టీఎస్పీ, ఆరచవతీతీచఫ్, సీఏఎఫ్, బ్యాంక్ లింకేజీ లోన్లు తీసుకున్న వారంతా తప్పనిసరిగా చెల్లింపులు చేయాలని తెలిపారు. నిర్ణీత గడువు లోపు చెల్లించని పక్షంలో నోటీసులు జారీ చేస్తామని స్పష్టం చేశారు. జి. మాడుగుల మండలానికి వెలుగు ద్వారా 307 గ్రూపులకు మొత్తం రూ.13 కోట్ల రుణాలు మంజూరు కాగా, ఇప్పటివరకు రూ.9 కోట్ల 72 లక్షలు పంపిణీ చేసినట్లు వివరించారు. అదేవిధంగా స్త్రీనిధి కింద 9 కోట్ల రూపాయల రుణాలు ఇచ్చామని, ఇంకా మరో కోటి రూపాయలు ఇవ్వాల్సి ఉందని తెలిపారు. ఈ అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకుని చిన్న వ్యాపారాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. సీసీలు, వీవోలు తమ బాధ్యతగా గ్రామాల్లో మహిళలకు అవగాహన కల్పించి, తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించేలా చొరవ చూపాలని ఏపీఎం భద్రరావు కోరారు. రుణాల సక్రమ వినియోగం వల్లే సంఘాలు బలపడతాయని, భవిష్యత్తులో మరిన్ని ఆర్థిక సహాయాలు అందే అవకాశాలు పెరుగుతాయని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సీసీలు, వి నాగేశ్వర రావు, నాగరాజు, కె మాత్యలింగం, అప్పల నాయుడు, సుందరి, ప్రసాద్, సింహాద్రి , వీవోలు పాల్గొన్నారు.

అఖండ భూమి

బుధవారం 21-01-2026

# శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు







**శ్రీశైలం జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా శ్రీ నటరాజ నృత్య కళాశాల, శ్రీశైలం వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, నమో నమో నటరాజ, శివతాండవం, నటరాజపూజ తదితర గీతాలకు భవితశ్రీ, అర్చన, తులసి, భ్రమరాంబిక, రాజేష్, వెంకటపూజిత, ఎస్ లక్ష్మి తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# శ్రీశైలం, దోర్నాలలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటన

ఆలయ అభివృద్ధిపై అధికారులతో మంత్రి గొట్టిపాటి సమీక్ష

సబ్ స్టేషన్ నిర్మాణం, భూగర్భ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుపై చర్చ

రథం తిరిగేందుకు వీలుగా పనులు త్వరితగతిన పూర్తికి ఆదేశం

ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



**శ్రీశైలం జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం,శ్రీశైలంకు వచ్చే భక్తుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని శ్రీశైలం దేవస్థానానికి ప్రత్యేక విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శాఖాధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు శ్రీశైలం, దోర్నాల ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆలయ అభివృద్ధి పనులు, భక్తుల సౌకర్యాలు, మౌలిక వసతుల కల్పనపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై, శ్రీశైలం దేవస్థానానికి సంబంధించిన భూగర్భ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుపై విస్తృతంగా చర్చించారు. అలాగే శ్రీశైలం మల్లిఖార్జున స్వామి, అమ్మవార్ల రథం సులభంగా తిరిగేలా అవసరమైన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి కావాలని స్పష్టం చేశారు. దోర్నాల వద్ద చెంచు గిరిజనులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాటామంతీ నిర్వహించారు. ఈ సందర్భంగా చెంచులు చేసిన విజ్ఞప్తులకు మంత్రి సానుకూలంగా స్పందించారు. గిరిజన తండాలకు ప్రస్తుతం అమలులో ఉన్న సోలార్ విద్యుత్ తరహాలోనే వ్యవసాయ అవసరాలకూ విద్యుత్ అందించే విధానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధి, మౌలిక వసతులు, గిరిజన సంక్షేమానికి సంబంధించిన అన్ని పనులు మూడు నెలల లోపు పూర్తయ్యేలా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను మంత్రి స్పష్టంగా ఆదేశించారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యేలు ఉగ్రనరసింహారెడ్డి, అశోక్ రెడ్డి తదితరులు మంత్రితో కలిసి పాల్గొన్నారు.

# పూర్తి పారదర్శకతతో ఈ పంట నమోదు ప్రక్రియ



**యర్రగొండపాలెం జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధికారులు మండలంలో వాదంపల్లి మరియు అమ్మని గుడిపాడు రైతు సేవ కేంద్రాలలో గ్రామసభలు నిర్వహించారు. ముందుగా వ్యవసాయ అధికారి కే నీరజ మాట్లాడుతూ, ఈ పంట నమోదు ప్రక్రియలో రైతులను భాగస్వామ్యం చేసే భాగంగా వ్యవసాయ శాఖ ఎసచవతీతీచంఎస్ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చింది. రబీ 2025-26 లో ఈ పంట నమోదు చేసే ముందు మూడు అంచెలుగా రైతులకు ఎసచవతీతీచంఎస్ పంపటం జరుగుతుంది.

1) గ్రామ వ్యవసాయ సహాయకులు రైతు యొక్క పంటను ముందుగానే ఏపీపీ లో షెడ్యూల్ చేసిన వెంటనే ఫలానా రోజున మీ పంట నమోదుకు రావడం జరుగుతుంది అని రైతుకు ఎసచవతీతీచంఎస్ అందుతుంది.

2) షెడ్యూల్ చేసిన రోజున రైతు సమక్షంలో పంట నమోదు చేసిన తర్వాత మరల ఇంకో ఎసచవతీతీచంఎస్ రైతుకు పంపడం జరుగుతుంది. ఏదైనా గ్రీవెన్స్ ఉంటే రైతు గ్రామ సహాయకులకు తెలియజేయవచ్చు.

3) గ్రీవెన్స్ ఏమీ లేకపోతే రైతు రైతు సేవ కేంద్రం వద్ద కానీ లేకపోతే ఆన్లైన్ లింక్ ద్వారా గాని ఈ పంట వివరాలను ధ్రువీకరించిన తర్వాత మూడవ ఎసచవతీతీచంఎస్ రైతుకు వస్తుంది.

ఈ విధంగా మూడు అంచలుగా ఈ పంట నమోదు ప్రక్రియ జరుగుతుంది. రబీలో ఈ పంట నమోదుకు ఆఖరి తేదీ ఫిబ్రవరి 25వ తేదీ అని అందరూ రైతులు ఈ పంట నమోదు చేపించుకోవాలని తెలియజేశారు.

గ్రామంలోని పంటల సాగు వివరాలు రైతులను అడిగి తెలుసుకున్నారు. కంది పంట వేసిన రైతులు తప్పనిసరిగా గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద సీఎం ఏపీపీ లో రిజిస్ట్రేషన్ చేపించుకోవాలని తద్వారా కొనుగోలు కేంద్రాల ద్వారా కందులు కొనుగోలు జరుగుతుంది అని తెలియజేశారు. అనంతరం రైతులు సాగు చేస్తున్న మిరప మరియు మొక్కజొన్న పంటలను పరిశీలించారు.ఈ పంట నమోదు ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## లింగాల గట్టు చాపల కంపెనీ వ్యాపారులకు రోడ్లపై చాపలు అమ్మే వారికి సిఐ సుబ్బారావు కౌన్సిలింగ్



**శ్రీశైలం జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం,నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆత్మకూర్!. డి.ఎస్.పి ,ఆధ్వర్యంలో శ్రీశైల టూ టౌన్ న్ సీఐ గంటా సుబ్బారావు , లింగాలగట్టు గ్రామం లోని చాపల, కంపెనీ ఓనర్ల కు,మరియు చేపలు వండే వారికి మరియు లింగాలగట్టు ప్రజలకు,లింగాలగట్టు లో జరిగే ట్రాఫిక్ సమస్య గురించి సుండిపెంట స్టేషన్ కు పిలిపించి వారికి ట్రాఫిక్ రూల్స్ తెలియచేసి మీరు ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించినచో మీ పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాము అని పదే పదే ట్రాఫిక్ అంతరాయం కలిగించినచో,మీ పైన కేసులు పెట్టి చర్యలు తీసుకుంటాము అని చాపల కంపెనీ వ్యాపారస్తులకు! కౌన్సిలింగచవతీతీచవ్వడం జరిగిందని సిఐ,సుబ్బారావు మీడియాకు తెలిపారు,,,

## తహసీల్దార్ మృతి పి హెచ్ సి లో ఆర్ డి ఓ సందర్శన



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండల తహసీల్దార్ ఎల్ ఎస్ వి ప్రసాద్ గుండె పోటుతో మృతి చెందినట్టు సమాచారం తెలియటంతో పాడేరు రెవెన్యూ డివిజనల్ మేజిస్ట్రేట్ (ఆర్ డి ఓ) లోకేశ్వరరావు, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏ ఓ కె . ప్రసాదరావు లు రాజేంద్రపాలెం పి హెచ్ సి కు విచ్చేసి తహసీల్దార్ మృత దేహాన్ని సందర్శించారు. ఆయన మృతి పట్ల స్థానిక వైద్యులు జగదీష్ నాయక్, శ్నేహాలత రెడ్డి లను అడిగి తెలుసుకున్నారు.తహసీల్దార్ ప్రసాద్ ఇక్కడ పి హెచ్ సి కి చేరే టైమ్ కే ఆయన పూర్తి స్పృహ కోల్పోయి ఉండగా తక్షణ వైద్య సేవలుగా సి పి ఆర్ చేసినప్పటికీ సుఖం లేదని వైద్యులు జగదీష్ నాయక్ తెలియజేసారు. గుండె పోటు ప్రమాదంతో మృతి చెందిన అతని పార్ధవ దేహాన్ని స్వగ్రామం తరలించి అన్నీ చర్యలు తీసుకోవాలని ఆర్ డీ ఓ లోకెవరరావు డిప్యూటీ తహసీల్దార్ కుమార స్వామికి ఆదేశించడంతో మృతదేహాన్ని తూ. గో. జిల్లా ధవిళేశ్వరానికి పూర్తి భద్రత తో తరలించారు.

**తహసీల్దార్ మృతి పట్ల నాయకులు,తహసీల్దార్లు సంతాపం.**

కొయ్యూరు తహసీల్దార్ ప్రసాద్ గుండె పోటు తో మృతి చెందిన విచారకరమైన సమాచారం తెలుసుకున్న ఎంపీపీ బడుగు రమేష్ బాబు, పి హెచ్ సి సి హెచ్ ఓ ప్రశాంత్ కుమార్,స్థానిక సర్పంచ్ లు పిటా సింహాచలం, బాలరాజు, ఎంపీడీవో జీవిడి ప్రసాద్, పలు శాఖల అధికారులు,ఉద్యోగులు, రెవెన్యూ వి ఆర్ ఓ లు, ఎస్ ఐ కిషోర్ వర్మ తదితరులు తహసీల్దార్ మృత దేహాన్ని సందర్శించి ఆయన అకాల మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరారు.

## దామచర్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ మన్నే



**ఎర్రగొండపాలెం, జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ కు ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ప్రకాశంజిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ డా మన్నే రవీంద్ర జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.రానున్న రోజులలో యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారిని కోరారు. భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చేకూరి ఆంజనేయులు నాయకులు షేక్ జిలాని,రమణారెడ్డి, వెంకటరెడ్డి,లింగయ్య లతోపాటు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోనసీమ తిరుమల వాడపల్లి లో 50 లక్షల రూపాయలతో నూతన ముఖ ద్వారం.



**ఆలమూరు, జనవరి 20(అఖండ భూమి న్యూస్):**కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొన సాగుతున్నాయి.ఈ క్రమంలో దాత తాడి నాగ మోహణరెడ్డి సహకారంతో సుమారు రూ.50 లక్షలకు పైగా వ్యయంతో నిర్మించనున్న నూతన ముఖద్వారానికి కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానందరావు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.శంకుస్థాపన అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్మించబోయే నూతన డార్మెటరీ గదుల స్థలాన్ని,వకుళామాత అన్నదాన భవనం నిర్మాణ పనుల ను,కోనేరు,రథశాల నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు.ఏటి గట్టు రోడ్డు అభివృద్ధి పనులు,త్వరలో చేపట్టనున్న నాలుగు లైన్ల బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను అధికారులతో కలిసి సమీక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముదునూరి వెంకట రాజు,ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు పాల్గొని, అభివృద్ధి పనులను నాణ్యతతో పాటు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కాస చాముండేశ్వరి,పెండెం కుమారి,సలాది నాగేశ్వరావు, సరేళ్ళ సరిత,ఏపుగంటి విజయ కుమారి,చింతపల్లి సత్యనారాయ ణ,తమ్మన సాయిప్రసాద్,సిస్ట సూర్య కుటుంబరావు,ఆలయ అర్చకులు,సిబ్బంది తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు.

## శ్రీశైలంబయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం



**శ్రీశైలం జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం,బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.,,

## త్రిపురాంతకంలో కెనరా బ్యాంకు ప్రారంభోత్సవం



**త్రిపురాంతకం 2జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకంలో మంగళవారం రోజున కెనరా బ్యాంకు ప్రారంభోత్సవం జరిగింది. కెనరా బ్యాంక్ మేనేజర్ గారు మాట్లాడుతూ మా బ్యాంకు నందు హౌసింగ్ రుణాలు వెహికల్ రుణాలు వ్యవసాయ రుణాలు బంగారం రుణాలు ఇస్తామని చెప్పారు. త్రిపురాంతకం మండలం చుట్టుపక్క గ్రామ ప్రజలు మా బ్యాంకు నందు ఖాతా ఓపెన్ చేసి మా సేవలు వినియోగించుకోవలసిందిగా కోరుచున్నాము మేనేజర్ మాట్లాడటం జరిగింది.

## దగ్గు మల్లి వారి పాలెం మున్సిపల్ కమిషనర్ పర్యటన





**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల పట్టణంలోని దగ్గు మల్లి వారి పాలెం 30 వార్డులో బాపట్ల మున్సిపల్ కమిషన్ రఘునాథ్ రెడ్డి విజిట్ చేశారు వార్డులోని ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు సిమెంట్ రోడ్లపై నీరు నిల్వ లేకుండా ఉండాలని డ్రైనేజ్ కాలువలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న తెలియజేసి పరిష్కార మార్గానికి కృషి చేయాలని తెలిపారు ఆయన వెంట బాపట్ల పార్లమెంట్ మహిళ అధికారి ప్రతినిధి కార్యదర్శి దగ్గు మల్లి రాణి ఆంధ్రియ శ్యామ్ సుందర్ వంశి సలగల రాజా మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ సిబ్బందికి కాకి యూనిఫాంలు పంపిణీ చేసిన... ముసిరెడ్డి ఆంజనేయులు చారిటబుల్ ట్రస్ట్





**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట పోలీస్ స్టేషన్,సర్కిల్ కార్యాలయంలోని 35 మంది పోలీస్ సిబ్బందికి జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన ముసిరెడ్డి ఆంజనేయులు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా యూనిఫార్మ్ పంపిణీ చేశారు.మంగళవారం ఉదయం జగ్గంపేట స్టేషన్ సిబ్బందికి ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో యూనిఫామ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్, జీను మణి బాబు ముఖ్యఅతిథిలుగాహాజరయ్యారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి సిఐ వై ఆర్ కె శ్రీనివాస్, ఎస్సై రఘునాథరావు, గ్రామ పెద్దల చేతుల మీదుగా యూనిఫాం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాండ్రంకి రాంబాబు, వేములకొండ జోగారావు,పీలామహేష్,చేలికాని హరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నందీశ్వరస్వామికి విశేషపూజ



**శ్రీశైలం జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** కల్యాణం కోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి శనగల బసవన్న స్వామివారికి విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా సర్కారీసేవగా ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోష కాలంలో అనగా సాయం సంధ్యా సమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

## శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



**శ్రీశైలం జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి కుమారస్వామివారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా సర్కారిసేవగానిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన

ఏపీఈడబ్ల్యూ ఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ గంజాయి నాగముని......



**నందికొట్కూరు జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** విజయవాడలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ ఎం.అంబేద్కర్ ఐఏఎస్ గారిని వారి కార్యాలయంలో ఏపీ ఈడబ్ల్యూఐడిసి రాష్ట్ర డైరెక్టర్ గంజాయి .నాగముని పూల బొకేలు కమిషనర్ గారి చేతికి ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానం చేసి మర్యాదపూర్వకంగా కలిసి ఇరువురు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర డైరెక్టర్. గంజాయి. నాగముని గారికి భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు దేవుడు దయతో అలంకరించాలని వారు ఆకాంక్షించారు.

# దామచర్ల జనార్ధన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కేశనపల్లి. మల్లికార్జున



**యర్రగొండపాలెం జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు శాసనసభ్యులు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ దామచర్ల జనార్ధన్ పుట్టినరోజు సందర్భంగా ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు దామచర్ల జనార్దన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువలతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా అభివృద్ధికి శక్తివంతనగా కృషి చేస్తున్న ఏకైక నాయకుడు దామచర్ల జనార్ధన్ అని వారు అన్నారు.

# నువ్వు ఎప్పుడూ నవ్వుతూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ

దామచర్ల జనార్ధన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పుల్లల చెరువు టిడిపి నాయకులు





**పుల్లల చెరువు జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు శాసనసభ్యులు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ దామచర్ల జనార్ధన్ పుట్టినరోజు సందర్భంగా పుల్లల చెరువు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోట్ల గోవిందు పుల్లలచెరువు మండలటీడీపీ సీనియర్ నాయకులు రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కాకర్ల కోటయ్య నాయకులు దామచర్ల జనార్దన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువలతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా అభివృద్ధికి శక్తివంతనగా కృషి చేస్తున్న ఏకైక నాయకుడు దామచర్ల జనార్ధన్ అని వారు అన్నారు. అలాగే పుల్లల చెరువు మండలం ఇంకా అభివృద్ధి జరిగేలా చూడాలని వారిని కోరారు. పుల్లలచెరువు మండల సమస్యలను ఈ సందర్భంగా వారికి తెలియజేసి ఉన్నతాధికారుల దగ్గరికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండల కన్వీనర్ పోట్ల గోవిందు, టిడిపి నాయకులు కేశనపల్లి మల్లికార్జునరావు, పయ్యావుల ప్రసాద్, పాలడుగు వెంకట కోటయ్య, కాకర్ల కోటయ్య, తదితరులు పాల్గొన్నారు..

# ఉచిత పశు వైద్య శిభిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ కృష్ణమూర్తి





**శంఖవరం జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ఈ నెల 19 నుండి 31వ తేది వరకు నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిభిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ కృష్ణమూర్తి సూచించారు. శంఖవరం మండలంలోని మండపం గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఉచిత పశు వైద్య శిభిరంలో ముఖ్య అతిధులుగా జిల్లా ప్రత్యేకాధికారి డాక్టర్ సుధాకర్, జెడి డాక్టర్ కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో పాడి పశువులకు కృత్రిమ గర్భోత్పత్తిలో ఆడ దూడలు పుట్టేలా వీర్యాన్ని ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పాడి పశువులకు వచ్చే గర్భ కోశ వ్యాధులను వైద్యుల సూచనలు, సలహాలతో వైద్య సేవల ద్వారా వ్యాధులను దూరం చేయవచ్చన్నారు. పశువులకు భీమా పథకాన్ని 85 శాతం ప్రభుత్వం వాటాగానూ, రైతులు 15శాతం వాటాతోనూ చేయించే వీలును రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వైద్య శిభిరంలో పశువుల మందులను జిల్లా పశు గణాభివృద్ధి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ కాంతారావు చేతుల మీదుగా రైతులకు అందించారు. కార్యక్రమంలో టిడిపి నేత పోలం చిన్న, ఉప సంచాలకులు డాక్టర్ అంబేద్కర్, సహాయ సంచాలకులు డాక్టర్ మనోజ్ కుమార్, పశు వైద్యాధికారులు కాకర్ల ప్రసాద్, లావణ్య, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రైతులకు మెమెంటోలు అందజేసిన చైర్మన్లు..

ఎడ్ల జతలకు వ్యవసాయ్ మార్కెట్, మున్సిపల్ చైర్మన్లు ప్రోత్సాహం..



**చిలకలూరిపేట జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని గోల్కొండ గార్డెన్? లో నిర్వహిస్తున్న ఎద్దుల పందాలు మూడవ రోజు అత్యంత ఉత్సాహంగా కొనసాగాయి. ఈ పోటీలలో పాల్గొని గెలిచిన రైతులకు, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా,మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలుగు వారి సంప్రదాయక్రీడలనుప్రోత్సహించడంలో రైతులు చూపుతున్న ఉత్సాహం అభినందనీయమని కొనియాడారు. వీరితో పాటు పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బత్తినేని శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ పట్టణ సెక్రెటరీ ఎం. రవి పాల్గొని రైతులకుశుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయరంగంలో రైతులు పడుతున్న కష్టాన్ని గుర్తించి, వారిని ఇలాంటి క్రీడల ద్వారా ప్రోత్సహించడం సంతోషకరమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్రీడా అభిమానులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నందికొట్కూరు ఎంపీడీవో కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం

ముఖ్య అతిథిగా... నందికొట్కూరు ఎమ్మెల్యే. గిత్త. జయసూర్య...

మండల అభివృద్ధికి సమిష్టి కృషి అవసరం...

ఎమ్మెల్యే గిత్త.జయసూర్య..




**నందికొట్కూరు జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలోని నందికొట్కూరు మండలంలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త. జయసూర్య మాట్లాడుతూ, నందికొట్కూరు మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. అలాగే వివిధ శాఖల పనితీరును ఎమ్మెల్యే సమీక్షించి, పెండింగ్ పనులను త్వరిగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం చూపకుండా తక్షణ పరిష్కారాలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పరులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి!

–జిల్లా అధ్యక్షులు ఉప్పర గోనబావి గోపాల్



పత్తికొండ జనవరి 20 (అఖండ భూమి న్యూస్): సగరులు,ఉప్పరులురాజకీయ, వ్యాపా ర,విద్య,వైద్యం వంటి అన్ని రంగాల్లో రా ణించినప్పుడే అభివృద్ధి చెందుతామని కర్నూలు జిల్లా సగర సంఘం అధ్యక్షు లు ఉప్పర గోనబావి గోపాల్ అన్నారు. మంగళవారం పత్తికొండ పట్టణంలోని ఉప్పరకట్ట పెద్దమ్మవ్వ దేవాలయం దగ్గ ర సగరుల సమావేశం ఏర్పాటు చేయ డం జరిగినది. ముందుగా పెద్దమ్మ అవ్వ కు ప్రత్యేక పూజలుచేసి సగరుల కుల దైవం భగీరథ మహర్షి చిత్రపటానికి పూ లమాలలు వేశారు. ఈ సమావేశానికి జి ల్లా అధ్యక్షులు ఉప్పర గోనబావి గోపాల్ హాజరై మాట్లాడారు. సగరులు ఐక్యతతో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చే ద్దామన్నారు. ప్రస్తుత సమాజంలో సగ రులు అన్ని రంగాల్లో రాణించినప్పుడే అభివృద్ధి చెందినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పత్తికొండ,తుగ్గలి,మద్దికే ర మండలాల ఉప్పరకుల పెద్దలు, సగ రులు పాల్గొన్నారు అనంతరం కొంత మంది సగరులు అభివృద్ధికి జిల్లా అధ్య క్షులు గోనబావి గోపాల్ కి విరాళాలు అందించారు.

పత్తికొండ మండలం నూతన కమిటీ ఎన్నిక : పత్తికొండ మండల సగర ఉప్పర నూత న కమిటీని జిల్లా అధ్యక్షులుఉప్పర గోనబావి గోపాల్ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా సింగాపు రం ఉప్పర వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యద ర్శిగా ఉప్పర బాలప్ప,గౌరవ అధ్యక్షులు గా టీచర్ నరసింహామూర్తి,ఉపాధ్యక్షు లుగా జూటూరు శ్రీనివాసులు,ట్రెజరర్ గా నరసింహామూర్తి,సహాయ కార్యద ర్శిగా కాంట్రాక్టర్ వెంకటేశ్వర్ల తో పాటు మరి కొంతమందిని సభ్యులు ఎన్నుకు న్నట్లు ఆయన వివరించారు. అనంత రం నూతన కమిటీ అధ్యక్ష,ప్రధాన కా ర్యదర్శులు సింగాపురం వెంకటేశ్వర్లు, ఉప్పర బాలప్ప మాట్లాడుతూ. సగరుల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

# టీడీపీ సీనియర్ నాయకులు గుత్తా వెంకటేశ్వర్లు మృతి, శోక సంద్రం లో గోవిందాపురం గ్రామం



**చిలకలూరిపేట జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** మూడు దశాబ్దాలకు పైగా తెలుగుదేశం పార్టీలో విద్యార్థి రాజకీయాలతో రాజకీయాన్ని ఆరంభించి, తెలుగు యువత నాయకునిగా పలు సంవత్సరాలు పార్టీకి సేవలందించి, అనంతరం మండల ప్రజా పరిషత్ నాయకునిగా, జిల్లా పార్టీ నాయకుడిగా తెలుగుదేశం పార్టీకి తన విస్తృత సేవలను అందించిన పార్టీ సీనియర్ నేత గుత్తా వెంకటేశ్వర్లు మంగళవారం నాడు ఉదయం 9.00 గంటలకు తుది శ్వాస విడిచారు. చిలకలూరిపేట మండలంలో కాంగ్రెస్ పార్టీకి కంచుకోట వంటి గోవిందాపురం గ్రామంలో పార్టీని పటిష్టం చేయడానికి విశేషమైన కృషి చేసి, కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న గ్రామాన్ని తెలుగుదేశం పార్టీకి బలమైన గ్రామంగా తీర్చిదిద్దారు. మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధిలో ముందజలో ఉంచారు. ప్రత్తిపాటి పుల్లారావు ఆశీస్సులతో మండల ప్రజా పరిషత్ నాయకునిగా బాధ్యతలు నిర్వర్తించారు. జిల్లా సహకార బ్యాంకు మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు కు అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు ఉన్న గుత్తా ఆకస్మిక మృతి పట్ల జి.డి. సి.సి. బ్యాంక్ మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు. మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని. మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్. బండారు పల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు. దగ్గుమల్లి సాంబశివరావు,చిలకలూరిపేట పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ , ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి , మద్దిబోయిన శివ , మురకొండ మల్లి బాబు అబ్దుల్ మజీద్,తో పాటు నియోజవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు సంతాపాన్ని వ్యక్తం చేసి తెలుగుదేశం పార్టీ కోసం సర్వ శక్తులు వడ్డీ పార్టీ అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని. పార్టీలకు అతీతంగా అందరి మన్ననలు పొందిన గుప్తా వెంకటేశ్వర్లు మన మధ్య లేకపోవడం పార్టీకి ఎంతో నష్టమని వారి ఆత్మ శాంతి చేకూరాలని దేవుడిని వేడుకుంటున్నట్లు వారు తెలిపారు. బుధవారం నాడు ఉదయం 9:00 గంటలకు గోవిందపురం గ్రామంలో అత్యక్రియలు జరుగుననీ వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో బంకులు దగ్ధం.కాలిపోయిన బంకులను పరిశీలి స్తున్న సిపిఐ నాయకులు



**పత్తికొండ అఖండ భూమి జనవరి 20 :** స్థానిక పోలీస్ స్టేషన్ వెనుక వైపు భాగా న ఉన్న ఐదు వ్యాపార వాణిజ్య బంకు లు సోమవారం తెల్లవారుజామున వి ద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు గురై మంట లు చెలరేగగా,చుట్టుపక్కల వారు అగ్ని మాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలా నికి చేరుకొని మంటలను అదుపు చేశా రు. షార్ట్ సర్క్యూట్ వల్ల బంకులలో ఉ న్న వస్తువులు పూర్తిగా కాలిపోవడంతో దాదాపుగా 20 లక్షల రూపాయలు న ష్టం జరిగినట్లు బాధితులు వాపోయా రు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కే ఈ శ్యాంబాబు,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, తహసిల్దా ర్ హుస్సేన్ సాహెబ్ ,ఎస్ రామచంద్ర రె డ్డి ,ఎస్ నాగరత్నమ్మలు సంఘటన స్థ లానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరు ను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా పి.రామచంద్రయ్య మాట్లా డు తూ షార్ట్ సర్క్యూట్ వల్ల నష్టపోయిన బాధితులకు తక్షణ పరిహారం రాష్ట్ర ప్ర భుత్వం ఒక లక్ష రూపాయలు చెల్లించి, వ్యాపారాలు కొనసాగించుకునేందుకు అవసరమైన వస్తు సామాగ్రిలతో పాటు 5 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇ వ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.రాజా సాహెబ్,మండల కార్యదర్శి యు.కారుమంచి,జిల్లా సమితి సభ్యు లు గురుదాస్,కారన్న,కృష్ణయ్య తదిత ర నాయకులు పాల్గొన్నారు.

# పార్సల్ సర్వీస్ కార్యాలయాలపై ఎక్సైజ్ అధికారుల ఆకస్మిక తనిఖీలు



**నందికొట్కూరు జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్ ఆదేశాల మేరకు నందికొట్కూరు పట్టణంలో ఉన్న పలు పార్సల్ సర్వీస్ కార్యాలయాల్లో ఎక్సైజ్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుళ్లు పద్మనాభం, శంకర్ నాయక్, కానిస్టేబుళ్లు శివన్న, సుధీర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు. పార్సల్ కార్యాలయాల్లో నిషేధిత వస్తువులు, అనుమానాస్పద రవాణాపై ప్రత్యేకంగా పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు పార్సల్ సర్వీస్ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఏదైనా నిషేధిత వస్తువు లేదా అనుమానాస్పద పార్సల్ గుర్తించిన వెంటనే నందికొట్కూరు పోలీస్ స్టేషన్?కు లేదా ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. ఇటీవల నందికొట్కూరు పట్టణానికి చెందిన కొందరు చదువుకున్న యువకులు డబ్బు ఆశతో ఆన్?లైన్ ద్వారా రసాయనాలను కొనుగోలు చేసి, పార్సల్ సర్వీసుల ద్వారా తెప్పించి మాదకద్రవ్యాల తయారీలో పాల్పడుతున్నట్టు విచారణలో వెలుగులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో పార్సల్ సర్వీస్ కార్యాలయాలు మరింత అప్రమత్తంగా ఉండాలని, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు అవకాశం కల్పించకుండా ప్రతి పార్సల్?ను జాగ్రత్తగా పరిశీలించాలని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజే సిన ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ కుమార్



**పత్తికొండ అఖండ భూమి జనవరి 20:** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను టిడిపి కార్యాలయం నందు మంగళవారం శాస నసభ సభ్యులు కేఈ.శ్యామ్ కుమార్ 38 మంది లబ్ధిదారులకు 25 లక్షల 50 వేల రూపాయలు విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవా ళ్లు అనారోగ్యంతో వైద్యం చేసుకున్న వా రు ఎన్టీఆర్ వైద్య సేవలు వర్తించని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎపి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అందించి పేదలకు అండగా నిలిచారు అని పేదల పక్షాన ఈ కూటమి ప్రభు త్వం పని చేస్తుందని అని అన్నారు. చెక్కుల అందుకున్న వారు ఎమ్మెల్యే కే. ఈ.శ్యామ్ కుమార్ గారికి అలాగే కూట మి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపా రు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకు లు కార్యకర్తలు పాల్గొన్నారు

# వృద్ధాశ్రమంలో వృద్ధులకు కంటి అద్దాల పంపిణీ చేసిన .డాక్టర్ హనుమంత్ రెడ్డి.




**పత్తికొండ అఖండ భూమి జనవరి 20:** స్థానిక వృద్ధాశ్రమంలో ప్రైవేట్ భాగస్వా మ్యంతో నడుస్తున్నటువంటి ఓల్డేజ్ హో మ్ లో గత నెలలో కంటి వైద్యుడు హను మంత రెడ్డి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు పరీ క్షలు చేసి మంగళవారం అవసరమైన వారికి కంటి అద్దాలు ఇవ్వడం జరిగినది ఇందులో స్థానిక మెడికల్ ఆఫీసర్ డా క్టర్ సుజాత మేడం పాల్గొని వారికి కంటి అద్దాలు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆమె వృద్ధాశ్రమంలో ఉన్న టువంటి వృద్ధులకు ఎటువంటి అనారో గ్య సమస్యలు వచ్చిన స్థానిక వైద్య సి బ్బందిని సంప్రదించాలని ఎప్పుడు మీ కు అందుబాటులో వైద్య సిబ్బంది ఉం టుందని తెలియజేశారు ఇందులో కంటి వైద్య డాక్టరు హనుమంత రెడ్డి ద్వారా కంటి అద్దాలు 14 మందికి జిల్లా నుంచి తెప్పించి వారికి అందజేయడం జరిగిం ది ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆ స్పరి సాయిబాబా,ప్రకాష్ ,శ్రీకళ ,అనిల్ మేనేజర్ మేనేజ్మెంట్ బాబు పాల్గొన్నా రు

# శివశక్తి మినీ గూడ్స్ వ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పీలా మహేష్ ఎన్నిక



**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** స్థానిక గోకవరం రోడ్డులోని జిల్లా పరిషత్ అతిధి గృహం ఆవరణలో జగ్గంపేట శివశక్తి మినీ వ్యాన్స్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో పీలా మహేష్ అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షుడిగా మండపాక వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడిగా మందపాక సత్యనారాయణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారందరినీ సభ్యులు ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పీల మహేష్ మాట్లాడుతూ జగ్గంపేటలో శివశక్తి మినీ వాన్స్ అసోసియేషన్ ఏర్పడి 30 సంవత్సరాలు అవుతుందని ఇందులో 60 మంది సభ్యులు ఉన్నారని వీరికి ఏ అవసరం వచ్చిన ఈ యూనియన్ ముందుంటుందని అదేవిధంగా ప్రభుత్వం ద్వారా ఏ అవసరం వచ్చినా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు నవీన్ మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు సహాయ సహకారాలతో ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో శివశక్తి మినీ వ్యాన్స్ అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# పోలీసులపై చర్యలకు ఎందుకు నిర్లక్ష్యం




**పత్తికొండ జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** డిసెంబర్ 24వ తేదీ కోర్టులో ఓ కేసులో లొంగిపోవడానికి వచ్చిన ముద్దాయిని కోర్టు లోకి చొరబడి ముద్దాయిని బయ టకు లాక్కో వెళ్లి,కోర్టుధిక్కరణకు పా ల్పడిన చిప్పగిరి పత్తికొండ ఎసచవతీచలపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు నిర్ల క్ష్యం చేస్తున్నారు అని న్యాయవాదులు ఎన్.కృష్ణయ్య,చంద్రశేఖర్ నాయుడు, మహేష్ అన్నారు. మంగళవారం న్యా యవాదులు ఆధ్వర్యంలో స్థానిక నాలు గు స్తంభాల కూడలి వద్ద 26 వ రోజు నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భం గా న్యాయవాదులు మాట్లాడుతూ కోర్టు ధిక్కరణకు పాల్పడిన పోలీసులపై ఎ లాంటి చర్యలు లేకపోవడం న్యాయ వ్య స్థకు అవమాన పర్చినట్లేని అన్నారు. కో ర్టు దిక్కరణకు పాల్పడిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని న్యాయ వాదులు డిమాండ్ చేశారు. పోలీసులపై చర్యలు తీసుకోకుంటే ఉద్యమాన్ని తీ వ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్య క్రమంలో న్యాయవాదులు బార్ వైస్ ప్రె సిడెంట్ జెగ్గిలి రవికుమార్,జాయింట్ సెక్రెటరీనరసరావు,కారప్ప,నాగభూషణ్ రెడ్డి,ప్రసాద్ బాబు,రవి ప్రకాష్,నారాయ ణస్వామి,ప్రసాద్ బాబు,శ్రీనివాస్ రెడ్డి, వీరేష్ ,ఇలియాస్ వెంకటేశ్వర్లు, సీనియ ర్ జూనియర్ న్యాయవాదులు తదిత రులు పాల్గొన్నారు.

# ఈనెల 23న ఉచితంగా అక్షరాభ్యాస కార్యక్రమం

తాండవ ప్రభుత్వ పాఠశాలలో



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల తాండవ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో ఈ నెల 23న వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాస కార్యక్రమములు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు 23వ తేదీ ఉదయం 10 నుండి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో వేద పండితుల తో చిన్నారులకు ఉచితంగా అక్షరాభ్యాసం చేయించనున్నారు పూజా సామాగ్రి పలక బలపం ఉచితంగా అందజేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు

# దామచర్ల జనార్ధన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైపాలెం నెమలి పురి. సురేష్



**యర్రగొండపాలెం జనవరి 20 (అఖండ భూమి న్యూస్):.** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు శాసనసభ్యులు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ దామచర్ల జనార్ధన్ పుట్టినరోజు సందర్భంగా ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు దామచర్ల జనార్దన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువలతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా అభివృద్ధికి శక్తివంతనగా కృషి చేస్తున్న ఏకైక నాయకుడు దామచర్ల జనార్ధన్ అని వారు అన్నారు.

అఖండ భూమి

బుధవారం 21-01-2026

# పోలీసు వారి వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతం అయింది ప్రధమ బహుమతి లచ్చిగూడెం టీం కైవాసం

**ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** ఏలూరు జిల్లా కోనూరు మండలం పోలీస్ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జూదాలు వద్దు, క్రీడలే ముద్దు అనే నినాదంతో యువతను క్రీడల వైపు మళ్ళించే ఉద్దేశంతో మండల క్రీడాకారులకు వాలీబాల్ టోర్నమెంట్ మూడు రోజులు పాటు నిర్వహించడం జరిగింది. యువత జూదాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నా వారుక్రీడలను క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సాహపరిచే లక్ష్యంతో ఈ పోటీలను ఏలూరు జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు డిఎస్పి వారి సారథ్యంలో కుక్కునూరు సిఐ గారి రమేష్ బాబు ఎస్సై రాజారెడ్డి గారిసహకారంతో నిర్వహించారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్లో మొత్తం 22 జట్లు పాల్గొనగా వద్దమైన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులుఅందజేశారు. ఏలూరు పార్లమెంటు సభ్యులు కుచ్చర్లపాటి అప్పలరాజు గారు రామకృష్ణ ట్రస్టు తరపున పదిహేను వేల రూపాయలు అండ్ ప్రైజ్ మనీ అందజేశారు. ద్వితీయ బహుమతిగా బూరుగుపాయ టీం గెలుచుకోగా ఈ



బహుమతిని పదివేల రూపాయలు జనసేన పార్టీ మండల అధ్యక్షులు మొలిశెట్టి యుగంధర్ గారు ప్రైజ్ మనీ అండ్ సీల్డ్ ఇవ్వడం జరిగింది. మూడో బహుమతిగా వందే వారి గుంపు కైవాసం చేసుకోగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పులి శ్రీను 5000 రూపాయలు అండ్ సీల్డ్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కుక్కునూరు సిఐ రమేష్ బాబు మాట్లాడుతూ కుక్కునూరు లో గెలిచిన మొదటి మూడు జట్లను మరియు డీలర్ కార్డు లో గెలిచిన మొదటి మూడుగట్లను ఉగాది పండుగ సందర్భంగా మళ్లీ కుక్కునూరు పోలీస్ స్టేషన్ సందర్భంగా ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించి జిల్లాస్థాయి పోటీలకు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుక్కునూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొలిశెట్టి నాగేశ్వరరావు ( నాగు ), కుక్కునూరు మండల జనసేన పార్టీ మండల అధ్యక్షులు మునిశెట్టి యుగంధర్ రావు గారు కుకునూరు మండలం ఉపసర్పంచ్ పిచ్చుక రాజు కుకునూరు మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ బూరుగుబాయ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డైనమిక్ లీడర్ కుంజా భద్రం కూటమి నాయకులు కార్యకర్తలు పోలీస్ సిబ్బంది సుకుమారు హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ ఏపీఎస్పీ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రయాణ సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

వాహనాలపై నిలబడి ప్రయాణం చేయడం ప్రమాదం.

సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారులు ముందుకు రావాలి.

.. కె.నరసింహ, ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.






**సూర్యాపేట,జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** కేసుల సత్వర పరిష్కారానికి సి సి కెమెరాల ఏర్పాటు తప్పని సరని వీటి ఏర్పాటుకు వ్యాపారులు, ప్రజలు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారుల నెలవారి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని నిర గత నెలలో జరిగిన నేరాల స్థితిగతులను సమీక్షించారు, అనంతరం కేసు దస్త్రాలను పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. నేర నిరూపణలో సిబ్బంది సాంకేతిక సామర్థ్యం కలిగి ఉండాలి, పిర్యాదులపై త్వరగా స్పందించి సంఘటనా స్థలానికి త్వరగా చేసుకోవాలని, రాత్రిళ్ళు పెట్రోలింగ్ పటిష్టంగా ఉండాలని, కేసులు పెండింగ్ లేకుండా వేగంగా దర్యాప్తు చేయాలని తెలిపారు. కేసుల్లో నేరస్తులకు త్వరగా శిక్షలు పడేలా పని చేయాలని, పోక్సో కేసుల్లో, మహిళా సంభంద కేసుల్లో వేగంగా దర్యాప్తు చేసి కోర్టులతో సమన్వయంగా పని చేసి నేరస్తులకు శిక్షలు పడేలా కృషి చేయాలన్నారు, పోలీసు వేగవంతమైన సేవలు అందించినప్పుడే ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో ఒక్క ప్రాణం కూడా పోకుండా సిబ్బంది పని చేయాలని ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేశారు. నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ వాహన దారులను ప్రజలను రోడ్డు భద్రత పట్ల అప్రమత్తం చేయాలని సూచించారు. నేరాల నివారణలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ఎక్కువ మొత్తంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రజలను, వ్యాపారులను ప్రోత్సహించాలి అని తెలిపినారు. రోడ్డు భద్రత పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడానికి అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా ముందుకెళ్లాలి అని అధికారులకు సూచనలు చేశారు. ప్రయాణ సమయంలో ప్రజలు వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ప్రమాదాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ ప్రయాణ సమయంలో సురక్షితంగా గమ్యం చేరాలని కోరారు. వాహనాలపై నిలబడి ప్రయాణం, ఎక్కువ మంది ప్రయాణం చేయడం ప్రమాదమని గుర్తు చేశారు. తప్పుడు మార్గంలో ప్రయాణం చేయొద్దు, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు అసాంఘిక కార్యకలాపాలకు అక్రమ రవాణాలకు పాల్పడితే అలాంటి వారిని ఉపేక్షించమని హెచ్చరించారు. ఈ సమావేశం నందు జిల్లా అడ్మిన్ అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్, డిసిఆర్బి డిఎస్పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, ఇన్స్పెక్టర్లు నాగేశ్వరరావు, రాజశేఖర్, వెంకటయ్య, ఎస్ ఐ లు, ఐటి కోర్ సిబ్బంది, డిసిఆర్బి సిబ్బంది ఉన్నారు.

## పాఠాలు బందు పెట్టి పనులు చేపిస్తున్న బడి పంతుల్లు

ప్రజ్ఞ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో విచారణ చేస్తున్న ఎస్సిఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజనర్సు





**బెల్లంపల్లి జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలంలోని ప్రజ్ఞ ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులతో పని చేపిస్తున్న యాజమాన్యం అని సోషల్ మీడియాలో వార్త పత్రికల్లో రావడంతో మంగళవారం స్కూల్ కు వెళ్లి స్కూల్ పిల్లలను వివరాలు వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజనర్సు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...బాలల పరిరక్షణ చట్టం ప్రకారం బాలలను ఇలాటి పనికి ఉపయోగిస్తే వారిపై చట్టపరమైన చర్యలను ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు.ప్రభుత్వాలు బాలల హక్కుల కోసం బాలల నిర్భంధ విద్య కోసం చట్టాలను రూపొందించారని చట్టాలను అతిక్రమిస్తే వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని అన్నారు.ఇట్టి విషయాన్ని ఎంఈఓ రాము,అలాగే స్థానిక కన్నెపల్లి ఎస్ హెచ్ ఓ భాస్కర్ తో మాట్లాడడం జరిగిందన్నారు.భవిషత్తు లో ఏ స్కూల్ లో కూడా విద్యార్థులతో ఎలాంటి పనులు చేయకుండా ఉండాలి అంటే ఇలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.అలాగే ఈ విషయాన్ని మన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు తెలియజేసి స్కూల్ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా జిల్లా అధికార ప్రతినిధి గోగర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు...

## హెల్మెట్ నమూనాను ఆవిష్కరించిన మంత్రి సీతక్క...





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన “అర్రువ్, అలివే” కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క (దానసరి అనసూయ) నూతన హెల్మెట్ నమూనాను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర లతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కొత్త హెల్మెట్ నమూనా భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండటంతో పాటు, సౌకర్యవంతంగా, తేలికగా రూపొందించబడిందని తెలిపారు. యువతతో పాటు అన్ని వయస్సుల వారు హెల్మెట్?ను నిత్యం వినియోగించేలా అవగాహన పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం తగ్గించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని, అందులో భాగంగానే “ూతీతీఱఙవ,“ూశ్రీఱఙవ” కార్యక్రమం ద్వారా ప్రజల్లో భద్రతా స్పృహను పెంచుతున్నామని మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రవాణా శాఖ ప్రతినిధులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మల్లెల



**ఆలేరు జనవరి 20. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని గత 12, ప్రస్తుత పదవ వార్డుకు చెందిన ఎలుగల పెద్దులు ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యనిర్వహక అధ్యక్షులు, మల్లెల ఫౌండేషన్ చైర్మన్ మల్లెల శ్రీకాంత్ మంగళవారం నాడు మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లెల ఫౌండేషన్ సభ్యులు కొన్నే మల్లేష్, ఎండి ఖలీల్, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

## అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా)14వ జాతీయ మహాసభల కరపత్రం ఆవిష్కరణ



**బెల్లంపల్లి జనవరి 20(అఖండ భూమి న్యూస్):**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిపట్టణంలో మంగళవారం సీఐటీయూ కార్యాలయ ఆవరణలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా 14వ జాతీయ మహాసభల కరపత్రం విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు చల్లూరి దేవదాస్ ఆశా జిల్లా అధ్యక్షురాలు సమ్మక్క వారు మాట్లాడుతూ...ఈనెల 25 నుండి 28 వరకు హైదరాబాదులో జరిగే మహాసభలను విజయవంతం చేయాలని,అదేవిధంగా 25న హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని బాస్ భవన్ మైదానంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని, మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండల ప్రజలు హైదరాబాదులో జరిగే మహిళా మహా ప్రదర్శనకు పెద్దఎత్తున తరలి రావాలని ఈ యొక్క సభకు సభ అధ్యక్షులు పీకే.హైద్వజాతీయ అధ్యక్షురాలు వక్తలు ఐద్వజాతీయ పాట్రన్ మాజీ ఎంపీ బృందా కారత్. అలాగే దావాలే ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి సుభాషిని ఆలీ ఐద్వా జాతీయ ఉపాధ్యక్షురాలు మాజీ ఎంపీ.ఎస్ పుణ్యవతి ఐద్వజాతీయ కోశాధికారి జూలకంటి రంగారెడ్డి ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఆహ్వానం మల్లు లక్ష్మి ఐద్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వందన సమర్పణ అరుణ జ్యోతి ఐద్వ రాష్ట్ర అధ్యక్షురాలు తదితర నాయకులు పాల్గొంటారన్నారు.దేశ నలుమూలల నుండి ఈ మహాసభకు వెయ్యి మంది ప్రజా ప్రతినిధులు హాజరు అవుతున్నారన్నారు.కాబట్టి ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు వేముల పుష్పలత,జి.రేణుక,ఆర్.సుజాత,ఎం.భాగ్యలక్ష్మి, ఎస్డి.కరుణిస,సిహెచ్.శాంత, ఈ.చంద్రకళ, జి.లక్ష్మి,ఎండి. షేర్ పాబా,బి.పద్మ,జై. లక్ష్మి,ఎస్.పద్మ,పి.పోచమ్మ, ఎన్.లక్ష్మి, ఎం.లీలావతి తదితరులు పాల్గొన్నారు...

## టీఎస్ యుటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




**గండీడ్, జనవరి 20. (అఖండ భూమి న్యూస్ ):** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్?ను స్థానిక మండల ఎంఈఓ రుద్రారం జనార్ధన్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయ సమాజంలో నూతన ఉత్సాహాన్ని నింపిన సందర్భంగా నిలిచింది. ఈ సందర్భంగా ఎంఈఓ జనార్దన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టీఎస్ యుటిఎఫ్ పాత్ర కీలకమని పేర్కొన్నారు. విద్యారంగంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు నైపుణ్యాలను మెరుగుపర్చుకుంటూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి కృషి చేయాలన్నారు. నూతన సంవత్సరంలో విద్యా వ్యవస్థ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు సేవియా మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కులు, సౌకర్యాల సాధన కోసం సంఘం నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. అధ్యక్షులు గంట శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించేలా సంఘం కృషి చేస్తుందని తెలిపారు. ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య నూతన సంవత్సరంలో ఉపాధ్యాయ సమాజం ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎ.గోవిందు, కోశాధికారి కె.వెంకటయ్యతో పాటు మండలంలోని పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ క్యాలెండర్ ప్రత్యేకతలను నేతలు వివరించారు.

# బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబీన్ సిన్హా...

శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు హేమసుందర్ రెడ్డి..

ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జేపీ నడ్డా నుంచి బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబీన్...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** ప్రధాని మోదీ, అమిత్?షా, జేపీ నడ్డా, పలువురు కేంద్రమంత్రులు, బీజేపీ ఎంపీలు సమక్షంలో నితిన్ నబీన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు అని డోన్ బీజేపీ నాయకులు అన్నారు . 45 సంవత్సరాల వయసులో బీజేపీ జాతీయ అధ్యక్ష పగ్గాలు చేపట్టిన అతిపిన్న వ్యక్తిగా నితిన్ నబీన్ రికార్డుసృష్టించారు అని అన్నారు భారత ప్రధాని కూడా నేను బీజేపీ కార్యకర్తను నా బాస్ నితిన్ నబీన్ అన్నారు. ఇంతటి మహోన్నత మైన పార్టీ బీజేపీ పార్టీ అని, ప్రపంచంలో ఏ పార్టీ కి లేని సభ్యత్వం మరియు ఆదరణ కలిగిన పార్టీ బీజేపీ పార్టీ అని బీజేపీ నాయకులు హేమసుందర్ రెడ్డి తెలియజేసారు.

## బాల వినాయక మేలుకొలుపు వారి ఆధ్వర్యంలో మర్రిపాలెం గ్రామంలో అన్న సమారాధన




**అనకాపల్లి జిల్లా నాచవరం మండలం జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం లోపల మర్రిపాలెం గ్రామంలో గత నెల రోజులుగా శ్రీశ్రీశ్రీ బాల వినాయక భజన బృందం గ్రామ ప్రజలు భక్తులు మేలుకొలుపు కార్యక్రమం చేపట్టి అనంతరం ఈనెల 22వ తేదీ లక్ష్మివారం గ్రామంలో అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని స్వామివారి అన్న సమారాధనలో పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు ఈ కార్యక్రమం గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు భక్తులు సహకారంతో జరుగుతుందని వారు తెలిపారు

## ప్రజల ఉపాధి హక్కుల పునరుద్ధరణకు గళరౌ మధారంలో గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం





**హన్వాడ. జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** ప్రజల ఉపాధి హక్కులు, పంచాయతీలకు పాలనా హక్కులు తిరిగి కల్పించాలని, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ హన్వాడ మండలం మధారం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ూ×జజ నాయకురాలు మినాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ గ్రామసభలో గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలతో గ్రామీణ ఉపాధిని దెబ్బతీస్తోందని, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తోందని మహబూబ్?నగర్ జిల్లా డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ ఆరోపించారు. గ్రామీణ ప్రజల జీవనాధారమైన ఉపాధి హక్కును కాపాడాల్సిన బాధ్యత కేంద్రానిదేనని ఆయన స్పష్టం చేశారు. ఈ గ్రామసభకు హన్వాడ మండల అధ్యక్షులు మహేందర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏ. సుధర్శన్, ఉపసర్పంచ్ మంజుల వెంకట్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, హన్వాడ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నవనీత, కిసాన్ సెల్ నాయకులు గంగి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రజల హక్కుల పరిరక్షణకు పోరాటం కొనసాగుతుందని నాయకులు ఈ సందర్భంగా తెలిపారు.

## నితిన్ నబీన్ ఎన్నికను స్వాగతించిన బిజెపి శ్రేణులు



**ఆలేరు జనవరి 20. (అఖండభూమి న్యూస్):** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులుగా నితిన్ నబిన్ ఎన్నికైన సందర్భంగా మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు నంద గంగేష్ మాట్లాడుతూ నితిన్ నబిన్ నాయకత్వంలో పార్టీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. భారతదేశ వ్యాప్తంగా ఇప్పటికే బలమైన శక్తిగా ఉన్న బిజెపి, దేశంలోని అన్ని రాష్ట్రాలలో అధికారాన్ని చేపట్టేందుకు సిద్ధంగా ఉందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంపరి లక్ష్మీనారాయణ, సముద్రాల శ్రీనివాస్, బందెల సుభాష్, సముద్రాల కల్పన, కమిటీకారి కృష్ణ, కటకం వెంకటేష్, సుంకరి సృజన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.....

# అంగన్వాడీ సేవలపై సర్పంచ్ సమీక్ష

గర్భిణులు--బాలింతలు--చిన్నారుల పోషకాహారంపై దిశానిర్దేశం



**మహబూబ్ నగర్.జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం ఫరీద్ గ్రామంలో అంగన్వాడీ సేవల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామ సర్పంచ్ తెలుగు శివకుమార్ అధ్యక్షతన మండల ఐసీడీఎస్ సూపర్?వైజర్ రజిత, గ్రామంలోని మూడు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల హాజరు వివరాలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, సేవల నాణ్యత తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ ప్రతి లబ్ధిదారుడికి సమయానికి సరైన పోషకాహారం అందేలా చూడాలని సర్పంచ్ సూచించారు. అలాగే విధుల్లో నిర్లక్ష్యం లేకుండా బాధ్యతగా పని చేయాలని, రికార్డులు సక్రమంగా నిర్వహించాలని అంగన్వాడీ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. గ్రామంలో మాతా--శిశు ఆరోగ్య పరిరక్షణకు అంగన్వాడీ సేవలు కీలకమని, సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు సాధ్యమని సూపర్?వైజర్ రజిత పేర్కొన్నారు.

# బీజేపీలో శ్రీరాముడికి సభ్యత్వం ఉందా..!

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాట్ కామెంట్స్..



**కామారెడ్డి, జిల్లా ప్రతినిధి జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** బీజేపీకి శ్రీరాముడికి సంబంధం ఏమిటని, శ్రీరామునికి బీజేపీలో సభ్యత్వం ఉందా? అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్లా రోడ్డులో గల కింగ్స్ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గంలో గెలిచిన నూతన సర్పంచులకు, ఉప సర్పంచ్?లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేవున్ని గౌరవించడం వేరని, దేవుని పేరుతో రాజకీయం చేయడం వేరన్నారు. శ్రీరాముని పేరు మీద ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీ ఓట్లు అడుగుతుందని, శ్రీరామునికి బీజేపీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికలు వస్తే హిందూ ముస్లిం మధ్య బీజేపీ తగాదా పెడుతుందని ఆరోపించారు. తాము ఏనాడైనా దేవుని పేరుతో ఓట్లు అడిగామా? అని ప్రశ్నించారు. రాజకీయానికి దేవునికి ముడి పెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## శిశు గృహంలో సౌకర్యాలపై డీఎల్ ఎస్ ఏ ఆకస్మిక తనిఖీ

-- పిల్లల హక్కులు, భద్రతకు ప్రాధాన్యం : డీఎల్ ఎస్ ఏ కార్యదర్శి ఇందిరా







**మహబూబ్?నగర్, జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ మార్గదర్శకాల మేరకు మహబూబ్?నగర్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ (ఱూూా) కార్యదర్శి డి. ఇందిరా మంగళవారం జిల్లా కేంద్రంలోని శిశు గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శిశు గృహంలో నివసిస్తున్న పిల్లల వసతి సౌకర్యాలు, ఆహార నాణ్యత, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. పిల్లల ఆరోగ్యం, శుభ్రత, జీవన ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించారు. పిల్లల హక్కులు, సంరక్షణ, భద్రతపై వారికి అవగాహన కల్పించిన డీఎల్?ఎస్?ఏ కార్యదర్శి, పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. పిల్లల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా చూడాలని సిబ్బందికి స్పష్టమైన సూచనలు చేశారు. శిశు గృహాల్లో పిల్లలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా మానవీయంగా, చట్టబద్ధంగా సంరక్షణ అందించాలని, నిర్లక్ష్యానికి తావు లేకుండా వ్యవహరించాలని ఆమె ఆదేశించారు.

అఖండ భూమి

బుధవారం 21-01-2026

## సారపాకలో ఇసుక దందాను అడ్డుకున్న అధికారులు

– జిల్లా కలెక్టర్,ఎస్పీ సీరియస్ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక



**సారపాక, జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం మండలం బూర్గంపాడు మండలం సారపాక ప్రాంతంలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై అఖండ భూమి దినపత్రికలో అక్రమ ఇసుక రవాణాపై ప్రచురితమైన కథనాలకు స్పందించిన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక తహసీల్దార్ గోదావరి నదిలోకి ట్రాక్టర్లు వెళ్లకుండా కఠిన చర్యలు చేపట్టారు.నదికి వెళ్లే దారులకు అడ్డంగా పోల్స్ ఏర్పాటు చేసి,ఇనుప తీగలతో కంచె వేయించారు.ఇసుక దొంగల ఆటలకు చెక్ పెట్టేందుకు పోలీస్ యంత్రాంగం పకడ్బందీ వ్యూహం,ప్రత్యేక నిఘాతో ముందుకు వెళ్తోంది.ఎస్పీ స్వయంగా ఇసుక అక్రమ రవాణా వ్యవహారంపై పర్యవేక్షణ చేస్తున్నారు.

– ప్రజల భాగస్వామ్యంతో....

"ప్రజలే పోలీసులు – ప్రజలే రెవెన్యూ" అనే నినాదంతో స్థానికులు, అప్రమత్తమయ్యారు. అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు చేరవేస్తున్నారు.

– టెక్నాలజీ వినియోగం...

స్థానిక యువత గూగుల్ జిపిఎస్ ఫొటోస్ తీస్తూ,అక్రమ రవాణా జరుగుతున్న ప్రాంతాలను ఆధారాలతో సహా పై అధికారులకు పంపిస్తున్నారు.

– ఐక్య పోరాటం...

సారపాకలో ఇసుక దోపిడీని అడ్డుకుంటామని స్థానిక నాయకులు,మీడియా ప్రతినిధులు మరియు ప్రముఖులు ముక్తకంఠంతో హెచ్చరిస్తున్నారు.

## బి.ఆర్.ఎస్ పార్టీ కేసులకు భయపడేది పార్టీ కాదు

నియోజక వర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ ...



**అశ్వాపురం,జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీశ్?రావుకు సిట్ నోటీసులు ఇవ్వడంపై పినపాక నియోజకవర్గం బి.ఆర్.ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ మండిపడ్డారు. కాంగ్రెస్ సర్కార్ కుట్రలను తెలంగాణ రాష్ట్రమంతా చూస్తోందని తెలిపారు.మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ...కేసులకు భయపడితే బీఆరచవతీతీచస్ పార్టీ ఉండేది కాదని అన్నారు. బీఆరచవతీతీచస్ నాయకులకు కేసులు కొత్త కాదని తెలిపారు. కేసుల పేరుతో విచారణకు పిలవడానికే సరిపోయిందని అన్నారు.ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని మండిపడ్డారు. విచారణల పేరుతో కొండను తవ్వి ఎలుకను కూడా పట్టడం లేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్?రావుకు ఇప్పటికే సుప్రీంకోర్టు క్లీన్?చిట్ ఇచ్చిందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అవినీతిని బయటపెట్టినందుకే కుట్ర పూరితంగా హరీశ్?రావుకు నోటీసులు ఇచ్చారని విమర్శించారు.

## సిపిఐ పార్టీలో పలువురి చేరిక

– కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రావులపల్లి రవి



**భద్రాచలం, జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) లో పలువురు చేరారు.సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్ మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారికి కండువాలు కప్పి సిపిఐలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వంద వసంతాలు సిపిఐ పార్టీలో చేరేందుకు యువత ఉత్సాహం చూపడం అభినందనీయం అన్నారు.పార్టీలో చేరిన వారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయాలని,ఉద్యమాలు నిర్వహించేందుకు ముందుకు వచ్చే వారికి పార్టీ అండదండలు మెండుగా ఉంటాయని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అసలైన పేదలు దరిచేరేందుకు కమ్యూనిస్టులు పాటుపడాలని,అప్పుడే ఎర్ర జెండా కింద పనిచేసిన సంతృప్తి దక్కుతుందని తెలిపారు.ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి కంభం మెట్టు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాటా సత్యం,మధార్,చింతలపూడి రిషి, భీమల సురేష్,పిడియాల మధు,రేసు సబిత,రాగుల జ్యోతి, పార్టీలో చేరగా పట్టణ కన్వీనర్ మారెడ్డి శివాజీ,ఏపూరి వెంకటేశ్వరరావు,ఎస్ వి ఎస్ నాయుడు,కొండబాబు,మహేష్ త్రిమూర్తులు,రామారావు,వెంకన్న, మహేష్,బాలరాజు,ఉమా దేవి తదితరులు పాల్గొన్నారు.

## నగర, పట్టణ, గ్రామలలో ఇందిరమ్మ రాజ్యం తీసుకురావడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం...

టీ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి సీతక్క, షబ్బీర్ షట్కర్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** నగర, పట్టణ, గ్రామాలలో ఇందిరమ్మ రాజ్యం తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పనిచేస్తుందని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్, ఎంపీ సురేష్ షట్కర్ లు అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ చౌక్ వద్ద స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహన్ని ఆవిష్కరించి ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మరింత అభివృద్ధి చేయడానికి ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలని ఉద్దేశంతోనే ఆమె దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆమె చేసిన సేవలను ఈ తరానికి అందించడానికి వాడవాడల ఇందిరమ్మ విగ్రహాలు ఏర్పాటుచేసి రాబోయే భావితరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా అందించాలని అన్నారు. భారతదేశంలో కులమతాలకు అతీతంగా ఇందిరమ్మ పరిపాలనను అందించి ప్రతి పేదవాడికి పట్టెడు అన్నం, కూడు ,గూడు అందించడమే ధ్యేయంగా పనిచేశారని గుర్తు చేశారు. సంస్కరణాలు, బ్యాంకుల పునరుద్ధరణ దేశ ఆర్థిక వ్యవస్థ ను గాడి తప్పకుండా చూడడం ఆమె ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చింది అని గుర్తు చేశారు. నాడు ప్రజలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ఆమె చక్కటి పాలన రాబోయే తరాలకు భవిష్యత్తుకు దిక్సూచిగా మారుతుందని అన్నారు. ఇందిరాగాంధీ త్యాగపడతామే నేడు ప్రపంచంలో గుర్తింపు దక్కిందని అన్నారు. ఆమె దేశం కోసం, దేశ ప్రజల కోసం తన ప్రాణాలను కూడా లెక్కచేయ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ ప్రజా ప్రతినిధులతో పాటు, మాయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతినిధులు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత వృద్ధిరేటు 7.3%కు చేరనుంది: ప్రపంచ బ్యాంకు అంచనా...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారతదేశం 7.3% వృద్ధిని నమోదు చేస్తుందని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. మెరుగైన కార్పొరేట్ ఆదాయాలు, బలమైన ఆర్థిక ఊపు దీనికి ప్రధాన కారణాలని నివేదిక పేర్కొంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐ ఎం ఎఫ్) కూడా భారతదేశం 2025 వృద్ధి అంచనాను 0.7 శాతం పాయింట్లు పెంచి 7.3 శాతానికి చేర్చింది. అయితే, తాత్కాలిక కారకాల వల్ల 2026, 2027లో వృద్ధి 6.4 శాతానికి కొద్దిగా తగ్గిచ్చని ఐ ఎం ఎఫ్ అంచనా వేసింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ బలాన్ని ప్రదర్శిస్తోందని, ఏశ్రీలో పెరుగుతున్నపెట్టుబడి దీనికి ప్రధాన కారణంగా పరిగణిస్తున్నారని ఐ ఎం ఎఫ్ తెలిపింది.

## డాలర్ పని ఔట్ రూపాయితో భారీ స్కెచ్ వేసిన భారత్ జై కొడుతున్న బ్రిక్స్ దేశాలు..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** బారతదేశ సరిహద్దు వాణిజ్యం, ఆర్థిక లావాదేవీలు, పర్యాటకానికి సంబంధించిన చెల్లింపులను మరింత వేగంగా, తక్కువ ఖర్చుతో నిర్వహించేందుకు బ్రిక్స్ దేశాల అధికారిక డిజిటల్ కరెన్సీలను (సి బి డి ఎస్ ) పరస్పరం అనుసంధానించాలనే కీలక ప్రతిపాదనను భారత కేంద్ర బ్యాంక్ – రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్ బి ఐ) ముందుకు తెచ్చింది. ఈ విషయం గురించి తెలిసిన రెండు అధికారిక వర్గాలు ఈ సమాచారాన్ని వెల్లడించాయని రాయిటర్స్ నివేదిక పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్య సంక్షోభాల నేపథ్యంలో ఈ చర్య క్రమంగా అమెరికా డాలర్?పై ఆధారపడటాన్ని తగ్గించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ప్రతిపాదనను 2026 దీ=×జూ శిఖరాగ్ర సమావేశం ఎజెండాలో చేర్చాలని ఆర్ బీ ఐ సూచించింది. ఈ సమావేశానికి ఈ ఏడాది చివర్లో భారతదేశం ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ ప్రతిపాదన ఆమోదం పొందితే బ్రిక్స్ దేశాల మధ్య వారి సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీలను నేరుగా అనుసంధానించేందుకు చేసే తొలి అధికారిక ప్రయత్నం ఇదే అవుతుంది. ఈ విషయంపై బహిరంగంగా మాట్లాడే అధికారం లేకపోవడంతో సంబంధిత వర్గాలు పేరు చెప్పడానికి ఇష్టపడలేదని రాయిటర్స్ తెలిపింది. ప్రస్తుతం బ్రిక్స్ కూటమిలో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికాతో పాటు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇరాన్, ఇండోనేషియా వంటి కొత్త సభ్యదేశాలు కూడా ఉన్నాయి. ఈ కూటమి చర్యలు అమెరికా దృష్టిని ఆకర్షించే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్పటికే దీ=×జూను అమెరికా వ్యతిరేక కూటమిగా విమర్శిస్తున్నారు. డాలర్ ఆధిపత్యాన్ని బలహీనపరిచే చర్యలు చేపడితే సుంకాలు విధిస్తామని హెచ్చరికలు చేస్తున్నారు. అయితే ఈ వ్యాఖ్యలపై రాయిటర్స్.. =దీ×, భారత ఆర్థిక మంత్రిత్వ శాఖను సంప్రదించగా వారు స్పందించలేదు. అలాగే బ్రెజిల్, రష్యా కేంద్ర బ్యాంకులు కూడా స్పందించలేదు. చైనా కేంద్ర బ్యాంకు తమ వద్ద పంచుకునే సమాచారం లేదని తెలిపింది, దక్షిణాఫ్రికా వ్యాఖ్యానించడానికి నిరాకరించింది. ముఖ్యంగా వాణిజ్యం, పర్యాటక చెల్లింపుల కోసం దీ=×జూ జదీణజల అనుసంధానం ప్రతిపాదన గతంలో ఎక్కడా వెల్లడికాలేదు. 2025లో రియో డి జనీరోలో జరిగిన దీ=×జూ శిఖరాగ్ర సమావేశంలో.. సభ్య దేశాలు సరిహద్దు లావాదేవీలను వేగవంతం చేయడానికి, ఖర్చులు తగ్గించడానికి చెల్లింపు వ్యవస్థల మధ్య పరస్పర అనుసంధానం అవసరం అని ప్రకటించాయి. దీనినే ఆధారంగా తీసుకొని ఈ ప్రతిపాదన ముందుకు వచ్చినట్లుగా తెలుస్తోంది. భారత డిజిటల్ రూపాయిని ఇతర దేశాల జదీణజలతో అనుసంధానించడం ద్వారా సరిహద్దు సెటిల్?మెంట్ సామర్థ్యం మెరుగవుతుందని, అలాగే రూపాయి అంతర్జాతీయ వినియోగం పెరుగుతుందని =దీ× భావిస్తోంది. అయితే, ఈ ప్రయత్నాలు డీ–డాలరైజేషన్?ను లక్ష్యంగా చేసుకున్నవి కావని =దీ× స్పష్టం చేసింది. ప్రస్తుతం దీ=×జూ దేశాల్లో ఏదీ పూర్తిగా రిటైల్ జదీణజని ప్రవేశపెట్టలేదు. అయితే ఐదు దేశాలు పైలట్ ప్రాజెక్టులను అమలు చేస్తున్నాయి. భారత్ 2022 డిసెంబరులో ప్రారంభించిన ఇ–రూపాయి ఇప్పటికే సుమారు 70 లక్షల వినియోగదారులను ఆకర్షించింది. చైనా కూడా తన డిజిటల్ యువాన్?ను అంతర్జాతీయంగా విస్తరించేందుకు ఆసక్తి చూపుతోంది. అయితే దీ=×జూ జదీణజ అనుసంధానం విజయవంతం కావాలంటే సాంకేతిక ప్రమాణాలు, పాలనా వ్యవస్థలు, వాణిజ్య అసమతుల్యతల నిర్వహణ వంటి అంశాలపై సభ్య దేశాల మధ్య విస్తృత ఏకాభిప్రాయం అవసరం. ఇతర దేశాలు అభివృద్ధి చేసిన సాంకేతిక వేదికలను స్వీకరించడంపై కొంత అయిష్టత ఉండటం పురోగతిని మందగించవచ్చని కొన్ని వర్గాలు చెబుతున్నాయి. గతంలో భారత్–రష్యా మధ్య స్థానిక కరెన్సీ వాణిజ్య ప్రయత్నాలు కూడా కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుంటే, దీ=×జూ డిజిటల్ కరెన్సీ అనుసంధానం ఒక దీర్ఘకాల ప్రయాణమే అయినప్పటికీ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒక కీలక మలుపుగా మారే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం







మంత్రి, ఎమ్మెల్యేల హామీ...





**ఆలేరు జనవరి 20. (అఖండభూమి న్యూస్):** రాష్ట్రంలోని మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి,కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశంతో స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ సకల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్యలు అన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్, ఆలేరు పట్టణ కేంద్రంలోని వై ఎస్ ఎన్ గార్డెన్లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా వారు జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, మహిళా సంఘాల ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి, కార్యక్రమాలను వేరువేరుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో గల స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.98,23,458 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాల చెక్కును అందజేశారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టామని గుర్తు చేశారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. రాష్ట్రంలో 265 కోట్ల మంది ఉచిత బస్సు ప్రయాణం చేసినందుకు ప్రభుత్వం 10 వేల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. ధనిక కుటుంబ సభ్యులతో సమానంగా పేదలకు సన్న బియ్యంతో ప్రతి పేద ప్రజలు కడుపు నిండా అన్నం తినాలనే లక్ష్యంతో మనిషికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నామని అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో అర్హులైన 16,152 మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో మహిళలు ఆర్థికంగా, బలోపేతం చేయడం కోసం పెట్రోల్ బంకులను ప్రభుత్వం మహిళల పేరున కేటాయిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రతి పేద వారు సొంత ఇంట్లో ఉండాలనే గొప్ప లక్ష్యంతో ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇళ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. యాదగిరిగుట్టతో పాటు యాదగిరిగుట్ట మున్సిపల్ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అందుకోసం 100 కోట్లతో యాదగిరిగుట్టలో అంతర్గత మురుగు కాలువల నిర్మాణ పనులు త్వరలో చేపట్టడం జరుగుతుందన్నారు. నూతన స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు మహిళలను కోరారు. యాదగిరిగుట్టలో 210 కోట్ల వ్యయంతో చేపట్టిన పైప్ లైన్ పనులు త్వరలో పూర్తి కావొస్తున్నందున ప్రతి ఇంటికి గోదారి జలాలు అందించనున్నట్లు చెప్పారు. గంధమల్ల రిజర్వాయర్ ప్రాజెక్ట్ పూర్తి అయితే పరిసర ప్రాంతాల రైతులకు లక్ష ఎకరాలకు సాగు నీరు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రజాపాలన ప్రజా ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. వడ్డీ లేని రుణాలను మహిళలకు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఆడ బిడ్డకు పుట్టింటి సారెగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల నుండి 100 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి మహిళలకు ఇందిరమ్మ చీరలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. త్వరలో ఇళ్లు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు, అభివృద్ధి పథంలో యాదగిరిగుట్టను ముందంజలో నిలబెట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కు గాను వివిధ బ్యాంకులు, శ్రీనిధి సహకారంతో 87 సంఘాలకు రూ.12,73,00,000 బ్యాంకు లింకేజి చెక్కును స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేశారు. అనంతరం ఆలేరు మండల కేంద్రంలోన వై.యస్.యన్ గార్డెన్స్ లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి వడ్డీ లేని ఋణాల చెక్కును పంపిణీ పంపిణీ చేశారు. అనంతరం ఆలేరులో మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో బాగంగా 375 మహిళా సంఘాలకు రూ.78,87,160 /-లు వడ్డీ లేని రుణాల చెక్కును స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరములో వివిధ బ్యాంకులు మరియు స్త్రీ నిధి వారి సహకారముతో 179 సంఘాలకు రూ.15,29,00,000/-లు బ్యాంకు చెక్కులను స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేశారు. ఆలేరు మున్సిపాలిటీలొ 176 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలోని 1065 వీధి వ్యాపారులను గుర్తించి, రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మహిళా సంఘ సభ్యులు ప్రభుత్వం అందించిన రుణాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, అధికారులు, తదితరులు తదితరులు పాల్గొన్నారు.....

## అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు....



**రాజపేట జనవరి 20. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలో గల శ్రీ వాసవి పట్టణ ఆర్యవైశ్య సంఘ భవనంలో మంగళవారం నాడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మహర్పణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీ వాసవి అమ్మవారి చిత్రపటం వద్ద దీపాలు వెలిగించి, మంగళ హారతులతో అమ్మవారిని కొలిచారు. స్తోత్ర నామాలతో రఘునాథపురం ఆర్యవైశ్య మహిళలు పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు....

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి....

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు డిమాండ్....



**భువనగిరి జనవరి 20. (అఖండభూమి న్యూస్):** గ్రామీణ పేదలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రూపొందించిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలంలోని జమ్మాపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి, నాయకతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరైన పద్ధతి కాదని అన్నారు. మహాత్మా గాంధీ మన దేశానికి స్వాతంత్రం తెచ్చిన గొప్ప మహనీయులు అని కొనియాడారు. మహాత్మా గాంధీ లేకుండా చేయాలని కేంద్రంలోని బిజెపి పాలకు కుట్రలు చేయడంపై ఆమె విరుచుకుపడ్డారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించేందుకు మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి





**ఆలేరు జనవరి 20. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామ మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బెదరబోయిన సిద్ధిరాములు పితృమూర్తి బెదరబోయిన సత్తయ్య మరణించిన విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి మంగళవారం నాడు సత్తయ్య నివాసానికి వెళ్లి ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం యాదగిరిగుట్ట మండలంలోని చిన్నకందుకూరు గ్రామానికి చెందిన వడ్లకొండ స్వామి ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ఆమె, స్వామి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆరచవతీతీచస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## తిరుమలేష్ దంపతులను పరామర్శించిన పలువురు



**రాజపేట జనవరి 20. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల బిఆరచవతీతీచస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ దంపతులు ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న బిఆరచవతీతీచస్ పార్టీ మాజీ మండల అధ్యక్షురాలు ఆడెపు రమాదేవి, పట్టణ మాజీ అధ్యక్షురాలు కవిత, నాయకులు కొట్టి పాముల భాగ్యలక్ష్మి, పెంట రజిత, ఎర్రగోకుల అంజలి, బిఆరచవతీతీచస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, కల్లూరు నాయకులు నంగునూరు వెంకటేశ్వర్ గౌడ్, రాజపేట ఆర్యవైశ్య యువజన విభాగం అధ్యక్షులు రాజు తదితరులు తిరుమలేశ్ నివాసానికి వెళ్లి, పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు....

# మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్డ్ విడుదలకు ముందే చేనేత రుణమాఫీని విడుదల చేయాలి

### మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి డిమాండ్...




**హైదరాబాద్ జనవరి 20. (అఖండభూమి న్యూస్):** మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే చేనేత కార్మికులకు రుణమాఫీ విడుదల చేయాలని చేనేత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు హైదరాబాదులోని సహారా ఎస్టేట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 6.784 మంది లబ్ధిదారులు ఉన్నారని అన్నారు. చేనేత కార్మికుల పోరాటపటంగా ప్రభుత్వం 33 కోట్ల రూపాయలు విడుదల చేసిందని గుర్తు చేశారు. మిగిలిన 16 కోట్ల 27 లక్షల రూపాయలను మంజూరు కోసం జీవో ఇచ్చారని చెప్పారు. మున్సిపాలిటీ ఎన్నికల షెడ్యూల్డ్ కు ముందే చేనేత కార్మికుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు. కేవలం 48 కోట్ల రూపాయలను రుణమాఫీ చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని సమయం పట్టిందని ఆరోపించారు. ఎన్నికల తాగినావాల తరహాలో నిధులు విడుదల చేయడం సిగ్గుచేటు అని అన్నారు. అన్ని జిల్లాలలో చోప్లి శాఖ అధికారులు బ్యాంకర్లతో చర్చించి, వడ్డీ మాఫీ సమాచారం ప్రకటించాలని కోరారు. చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ లోన్ రుణమాఫీ సైతం చేసి, నూతన రుణాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘాలను పునరుద్ధరణ చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి సూచించారు. 12 సంవత్సరాల నుండి చేనేత సహకార సంఘానికి ఎన్నికల నిర్వహించకుండా, చేనేత సహకార సంఘాలను నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. జియో టాక్ ఉన్న ప్రతి చేనేత కార్మికునికి 2000, అనుబంధ కార్మికునికి వెయ్యి రూపాయలను వెంటనే వారి ఖాతాలలో జమ చేసి, చేనేత భరోసా పథకం అమలు చేయాలని కోరారు. లేకుంటే చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించి, రానున్న మున్సిపల్ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్, రాష్ట్ర కార్యదర్శి మునం నరహరి, నాయకులు శ్రీశైలం, పెంటయ్య, శేఖరయ్య, తదితరులు పాల్గొన్నారు....

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి వైద్య విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యం



మహబూబ్నగర్ ఎస్?.వి.ఎస్ వైద్య కళాశాలలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం





**మహబూబ్ నగర్. జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** ఎస్?.వి.ఎస్ వైద్య కళాశాల విద్యార్థులకు మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటి సామాజిక–వైద్య ప్రభావాలపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డీటీసీ డీఎస్పీ గిరిబాబు, డీసీఆర్బీ డీఎస్పీ రమణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీటీసీ డీఎస్పీ గిరిబాబు మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వాడకం వల్ల విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు పడతాయని తెలిపారు. ముఖ్యంగా జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, చదువుపై ఆసక్తి కోల్పోవడం, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు. భవిష్యత్తులో వైద్యులుగా సమాజానికి సేవ చేయాల్సిన విద్యార్థులు ఈ విధమైన అలవాట్లకు లోనైతే వారి వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబ గౌరవం, సమాజంలో విలువ కూడా దెబ్బతింటుందని హెచ్చరించారు. మాదకద్రవ్యాల వాడకం వల్ల నేరప్రవృత్తికి దారి తీసే ప్రమాదం, చట్టపరమైన సమస్యలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, దీని వల్ల తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులు సమాజంలో ఎదుర్కొనే మానసిక వేదనను కూడా విద్యార్థులు గుర్తించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కష్టపడి పెంచిన తల్లిదండ్రుల ఆశలను నిలబెట్టుకోవాలంటే మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. డీసీఆర్బీ డీఎస్పీ రమణారెడ్డి మాట్లాడుతూ, యువతలో మాదకద్రవ్యాలపై పెరుగుతున్న ఆసక్తి ప్రమాదకరమని, విద్యార్థులు సానుకూల ఆలోచనలతో చదువుపై దృష్టి సారించాలని అన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, కళాశాల సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు.

# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా చర్యలు తీసుకోవాలి

### పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
### బెల్ట్ షాపులను పూర్తిగా నివారించాలి
### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా
### మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు
### జిల్లా ఎస్పీ సునీల్ షేరాన్









**నంద్యాల, జనవరి 20 (అఖండ భూమి న్యూస్) :** జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన (చీజూ=ఙ) జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్ రాజకుమారి గణియా, ఎస్పీ సునీల్ షేరాన్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడకంపై జిల్లాలోని పాఠశాలల, కళాశాలల నుంచి ఏవైనా ఫిర్యాదులు వచ్చాయా అనేది పరిశీలించాలన్నారు. పాఠశాలల్లో, కళాశాలల్లో విస్తృతంగా మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడకంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు బానిస కాకుండా పోలీస్ విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. వాటిని వాడితే వచ్చే దుష్పరిమాణాలపై ఎక్సైజ్, సెబ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. సంక్షేమ హాస్టల్లలో విద్యార్థులను గమనిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో బెల్టు షాపుల నివారణకు పోలీస్ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పాములపాడు మండలంలో బెల్ట్ షాపులు అధికంగా ఉన్నాయని వీటిని పూర్తిగా నివారించాలన్నారు. నాటు సారా తయారు చేస్తున్న చెంచుతాండాలు మారుమూల గ్రామాల ప్రజలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించి నాటు సారా తయారీ నుంచి వారిని పూర్తిగా విముక్తి పరచాలన్నారు. నందికొట్కూరు మండలంలోని షికారు కాలనీవాసులకు ఉపాధి అవకాశాలు కల్పించి నాటు సారా తయారీని నివారించాలన్నారు. పాఠశాలలు, కళాశాలలకు దగ్గరలో ఉన్న బ్రాందీ షాపులను ఇతర ప్రాంతాలకు తరలించాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పి సునీల్ షేరాన్ మాట్లాడుతూ....వివిధ ప్రాంతాల నుంచి దిగుమతి అయ్యే గంజాయి, గుట్కా తదితర మత్తు పదార్థాలను నియంత్రించేందుకు పోలీసులతో పాటు రెవెన్యూ ఇతర శాఖల అధికారులు సహకరించాలన్నారు. జిల్లాలోని అన్నీ పోలీసు స్టేషన్ల పరిదిలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి గంజాయి ఇతర మత్తు పదార్థాలపై దాడులు నిర్వహించి అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎక్కడైతే మత్తు పదార్థాలు లభ్యమవుతున్నాయో ఆయా ప్రదేశాలను గుర్తించి తమకు తెలియజేయాలన్నారు. అన్ని విద్యాసంస్థలు కళాశాలల్లో విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని సంబంధిత కళాశాలల యాజమాన్య కమిటీలకు సూచించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్,పోలీసు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డీఈవో, ఐసిడిఎస్ బీసీ, ఎస్సీ వెల్ఫేర్ తదితర శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# ఇతరులు, మిగులు భూమి, అన్ క్లైయిమ్డ్ భూమి అంశాలపై ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలి




### రీ సర్వే ప్రక్రియ నిబంధనల ప్రకారం పకడ్బందీగా జరగాలి
### ప్రతి మంగళవారం రెవెన్యూ పురోగతిపై సమీక్ష తప్పనిసరి
### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, జనవరి 20 (అఖండ భూమి న్యూస్) :** ఇతరులు, మిగులు భూమి, అన్ క్లైయిమ్డ్ భూమి అంశాలపై ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, అలాగే రీ సర్వే ప్రక్రియ ఎటువంటి లోపాలు లేకుండా నిబంధనల ప్రకారం పకడ్బందీగా జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో తహసీల్దార్ లు, మండల సర్వేయర్ లు, ఆరచవతీతీచస్ డిటి ల కు మిగులు భూమి, క్లెయిమ్ చేయని భూమి తదితర అంశాలపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇతరులు, మిగులు భూమి, అన్ క్లైయిమ్డ్ భూమి అంశాలపై సిసిఎలచవతీతీచ జారీ చేసిన నిబంధనలు పాటించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ క్లినిక్?ల ద్వారా వచ్చిన దరఖాస్తులలో ఎక్స్?టెన్షన్ వేరియేషన్, డాటెడ్ భూములు, ఇతర సమస్యలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులు అన్నిటినీ వచ్చే కలెక్టర్ కాన్ఫరెన్స్ లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. క్షేత్రస్థాయికి వెళ్లి పరిష్కరించాల్సిన సమస్యలను అక్కడికి వెళ్లి వెరిఫై చేసి పరిష్కరించాలన్నారు... పెండింగ్ లో ఉన్న మ్యూటేషన్ దరఖాస్తులు బియాండ్ ఎసచవతీతీచలచవతీతీచ వెళ్లకుండా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు.. ఇప్పటి నుండి ప్రతి మంగళవారం రెవెన్యూ పురోగతి, రెవెన్యూ సంబంధిత అంశాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత సమావేశాల్లో మండల, డివిజన్ స్థాయి పెండింగ్ అంశాలపై సమగ్రంగా చర్చించి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు... అన్ క్లెయిమ్డ్ భూముల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయాలన్నారు.. క్షేత్రస్థాయిలో సమగ్ర తనిఖీలు నిర్వహించి, రైతుల అనుభవం, సమర్పించిన డాక్యుమెంట్లు, ఆధారాలు, ఆర్.ఓ.ఆర్, ఈ.సి వంటి అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.. జాయింట్ ఎల్.పి.యం సమస్యను ప్రాధాన్యతతో పరిష్కరించాలని, రీ--సర్వే పూర్తయిన గ్రామాలలో ఫైనల్ డీఎలచవతీతీచర్ పెండింగ్? ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు.. రెవెన్యూ వ్యవస్థలో ప్రతి అంశం రైతులకు న్యాయం చేకూరేలా, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ రీ సర్వే లో విస్తీర్ణం సమస్యలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. రీ సర్వే లో విస్తీర్ణంకు సంబంధించిన సమస్యలను పరిష్కరించటానికి ప్రభుత్వం ఒక సర్క్యులర్ జారీ చేసిందని, సర్క్యులర్ లో ఉన్న అంశాలను చదివి, నిబంధనల ప్రకారం సమస్యలను పరిష్కరించాలన్నారు. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ నందవరం, ఎమ్మిగనూరు మండలంలో పెండింగ్ లో ఉన్నాయని వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో పట్టా భూములు ఇనామ్ భూములుగా నమోదు అయిన కేసులను గుర్తించి వాటిని 15 రోజుల్లో లోపల సుమోటో కరెక్షన్ ద్వారా పరిష్కరించాలని జేసీ ఆదేశించారు. సమావేశంలో డిఆరచవతీతీచ సి. వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, ఆదోని ఇంచార్జి ఆర్డీఓ అజయ్ కుమార్, అన్ని మండలాల తహసిల్దార్ లు, సర్వేయర్ లు, డిప్యూటీ తహసిల్దార్ లు తదితరులు పాల్గొన్నారు..

# మహిళల హక్కుల కోసం నిరంతరం ఐద్వా పోరాటం



**భువనగిరి జనవరి 20. (అఖండభూమి న్యూస్):** మహిళల సమస్యల పరిష్కారం కోసం, హక్కుల కోసం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నిరంతరం కృషి చేస్తుందని మండల అధ్యక్షురాలు రాసాల నిర్మల, కార్యదర్శి కొండమడుగు నాగమణి లు అన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామంలో కమిటీ ఆధ్వర్యంలో జనవరి 25 నుండి 28 వరకు నిర్వహించే అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జాతీయ మహాసభ సందర్భంగా నిర్వహించే బహిరంగ సభకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరుతూ వ్యవసాయ పనులు (నాట్లు వేస్తున్న) చేస్తున్న కూలీలను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం, విద్య, బాల్యవివాహాల నిషేధం, పురుషులతోపాటు స్త్రీలకు సమాన ఆస్తి హక్కు, వరకట్న వేధింపుల నిరోధక చట్టం, గృహించ నిరోధక చట్టం, పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నివారణ చట్టం, మహిళా కమిషన్ ఏర్పాటు చేసేందుకు ఐద్వా చేసిన పోరాటాలను ఈ సందర్భంగా వివరించారు. మహిళల సమస్యలే ఐద్వా ప్రధాన సమస్యలుగా భావించి నిరంతరం పోరాటాలు చేస్తుందని అన్నారు. జాతీయ మహాసభల సందర్భంగా నిర్వహించే బహిరంగ సభకు మహిళాలోకం పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకురాలు అన్నం పట్ల బాలమని, గ్రామ నాయకురాళ్లు రాసాల ధనమ్మ, మమత, కోయగూరి హంసమ్మ, చిక్కుల పుష్పమ్మ, భారతమ్మ, కావిడి లక్ష్మి, భారతమ్మ, గంగబోయిన భాగ్యమ్మ, మచ్చ ఈశ్వరమ్మ, బోదాస్ సత్తమ్మ, ఎనబోయిన లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు....

# మున్సిపల్ ఎన్నికలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్....





**జనగామ జనవరి 20. (అఖండభూమి న్యూస్):** త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించి, మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రజలు సహకరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ కోరారు. మంగళవారం నాడు జనగామ జిల్లా కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సిపిఎం పట్టణ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో ప్రజల సమస్యలపై అవగాహన లేని వివిధ రాజకీయ పార్టీల నాయకులు డబ్బే ప్రధాన లక్ష్యంగా పోటీలో దిగుతున్నారని ఆరోపించారు. పట్టణంలోని అన్ని వార్డులపై పూర్తిస్థాయి అవగాహన కలిగిన సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా పట్టణం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన కు అవకాశం ఉందని అన్నారు. ప్రజా సమస్యలపై అవగాహన లేకుండా డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలే ధ్యేయంగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు తగిన బుద్ధి చెప్పి, నిరంతరం ప్రజల సమస్య పరిష్కారం కోసం పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి అహల్య, నాయకులు బూడిద గోపి, హజారుద్దీన్, బొట్ల గణేష్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# సెల్ ఫోన్ అప్పగింత



**బెల్లంపల్లి జనవరి 20(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఇద్దరి యువకులకు పోగొట్టుకున్నరు. అట్టి మొబైల్ ఫోన్ లు మళ్ళీ వారికి అప్పగించడం జరిగిందని మాధారం ఎస్సై సౌజన్య తెలుపారు.మాదారం 3 ఇంక్లైన్ గ్రామానికి చెందిన చిలువేరి సాయికిరణ్ (సామ్సంగ్ మొబైల్) రేపల్లెవాడ గ్రామానికి చెందిన ఉరడి సాయికుమార్ (రియల్ మీ మొబైల్) ఫోన్లు ఇటీవల వారు పోగొట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో అలాగే సీ.ఈ.ఐ.ఆర్ పోర్టల్ నందు ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు.పోలీసు వారు వెతికి మళ్లీ వారికి మొబైల్ ఫోన్ లను అప్పజెప్పడం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరు తమ మొబైల్ ఫోన్లు జాగ్రత్తగా ఉంచుకోవాలని అదేవిధంగా అనుకోకుండా ఎప్పుడైనా మొబైల్ ఎక్కడైనా పడిపోతే వారు ఆన్లైన్ లో సీ.ఈ.ఐ.ఆర్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకున్న తర్వాత పోలీసు శాఖ వారు పూర్తిస్థాయిలో విచారించి మళ్లీ తిరిగి బాధితులకు అందజేయడం జరుగుతుందని ఎస్సై సౌజన్య తెలిపారు.సెల్ ఫోన్ తమకు అప్పగించినందుకు ఎసచవతీతీచ కీ ధన్యవాదాలు తెలియజేసారు...

# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయండి

### పాణ్యం నియోజకవర్గం ఎన్నికల అధికారి/ జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్






**కర్నూలు, జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** పాణ్యం నియోజకవర్గం ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని పాణ్యం నియోజకవర్గం ఎన్నికల అధికారి/జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి రూరల్ మండలాలలో ఓటర్ల మ్యాపింగ్ పురోగతి బాగా వచ్చిందని, అర్బన్ వార్డు లలో కూడా ఓటర్ల మ్యాపింగ్ లో పురోగతి తీసుకొని వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా బూత్ స్థాయి అధికారులందరూ ఇంటి ఇంటికీ వెళ్లి 18 సంవత్సరాలు నిండిన వారందరితో ఫార్మ్ 6 దరఖాస్తు అప్లై చేయించి వారికి ఓటు హక్కు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. ఒకవేళ ఎవరైనా మరణించినట్లయితే సంబంధిత వారి యొక్క డెత్ సర్టిఫికెట్ తీసుకొని, ఒకవేళ డెత్ సర్టిఫికెట్ లేనట్లయితే చుట్టు ప్రక్కల వారి పంచనామ తీసుకొని ఫామ్ 7 ద్వారా ఓటును తొలగించాలన్నారు.. పేరు దిద్దుబాటు, చిరునామా మార్పు తదితర లాంటివి ఫామ్ 8 ద్వారా ఎటువంటి తప్పిదాలు జరగకుండా సక్రమంగా చేయాలన్నారు.. సమావేశంలో గడివేముల తహసిల్దార్ వెంకట రమణ, పాణ్యం తహసిల్దార్ నవీన్ రెడ్డి, పాణ్యం ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ అనురాధ, టిడిపి పార్టీ తరుపున నాగేశ్వర్ రెడ్డి ,వైఎసచవతీతీచర్సిపి పార్టీ తరపున సురేష్, సిపిఎం పార్టీ తరుపున రామకృష్ణ , బిజెపి పార్టీ తరుపున రామ్మోహన్ రెడ్డి ,జనసేన పార్టీ తరుపున మంజునాథ్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరుపున రజాక్ వలి తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన మూడవ తరగతి విద్యార్థిని





**నంద్యాల, జనవరి 20 (అఖండ భూమి న్యూస్):** నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్?కు చెందిన మూడవ తరగతి విద్యార్థిని కె. నాగసారిక (తండ్రి : కె. సుబ్బారాయుడు) వరల్డ్?వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించి పాఠశాలకు, జిల్లాకు గర్వకారణంగా నిలిచిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మంగళవారం కలెక్టర్ చాంబర్ లో కె. నాగసారిక విద్యార్థినిని ఘనంగా సత్కరించి అభినందించారు. కేవలం 28 సెకన్లలో 100 హిందీ పదాలను అత్యంత వేగంగా ఉచ్చరించి ఈ ప్రతిష్టాత్మక రికార్డును సాధించిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ విజయం నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యా ప్రమాణాలకు నిదర్శనమని తెలిపారు.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559